

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 5, నవంబర్ 2023 16 పేజీలు


# అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి: దాస్యం



16లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పదో డివిజన్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. మహిళా సోదరీ సోదరమణులు, బోణాలతో హారతులతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారితో కలిసి డప్పు చప్పుళ్లతో ఆడబిడ్డలతో కలిసి ఇల్లిల్లు తిరుగుతూ ప్రచారం

# చేసిన పనులే.. శ్రీరామరక్ష

2లో..

వివరాలు 2లో..

- అభివృద్ధినే నమ్ముకున్న ఆరూరి
- ఐదేళ్లలో మారిన వర్ధన్నపేట రూపురేఖలు
- ఎమ్మెల్యే ప్రతిష్ట పెంచిన ప్రభుత్వ పథకాలు
- ఉపాధి కల్పన ద్వారా యువతకు చేదోడు
- రమేష్ హ్యాట్రిక్‌కు కలిసొస్తాయంటున్న రాజకీయ విశ్లేషకులు

*వరంగల్-ప్రభాతవార్త ప్రతినిధి:*

రాజకీయ జెండాలు.. అజెండాల మాటెలా ఉన్నా అభివృద్ధి విషయంలో ఈ నియోజకవర్గవ్యాప్తంగా ఏకాభిప్రాయం వ్యక్తమవుతోంది. వర్ధన్నపేట నియోజక వర్గంలో గడిచిన ఏడేళ్లలో చేపట్టిన పనులే ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు శ్రీరామరక్షగా మారబోతున్నాయి. ప్రభుత్వ పథకాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ఆరూరి వేసిన అడుగులు ఎన్నో కుటుంబాలకు ఆసరా అయ్యాయి. కరోనా కష్టకాలంలో గట్టుమళ్ల ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలు ఆరూరి రమేష్‌ను అందరివాడిని చేశాయి. వెరసి గడిచిన ఐదేళ్ల కాలంలో ఆయన చేసిన పనులే ఇప్పుడాయనకు ప్రచారాస్త్రాలుగా మారాయి.









# ఓటుహక్కు వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలి



16లో..

## జిల్లా కలెక్టర్ శశాంక

*మరిపెడ, నవంబర్04, ప్రభాతవార్త*

ఓటుహక్కు పొందడంలో చూపిస్తున్న ఆసక్తి, ఉత్సాహాన్ని ఓటువేయడంలో కూడా చూపించి యువత సత్తాచాటాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక పిలుపునిచ్చారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు చైతన్య కార్యక్రమాన్ని వివిధ కళాశాలల విద్యార్థులతో కలసి నిర్వహించిన ర్యాలిని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బావి భారత పౌరుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకలని ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు



2లో..

# కలెక్టరేట్‌ను తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023సందర్భంగా జిల్లాలో ఎన్నికల వ్యయ పరిశీలన నిమిత్త కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో జనగామ నియోజక వర్గంకు గన్నత్‌ఝూ ఐఆర్ఎస్, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు తులేశ్వర్ ప్రసాద్ ఐఆర్ఎస్‌లను కేటాయించారు. ఈసందర్భంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జనగామ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు గన్నత్ ఝూ ఐఆర్ఎస్, తులేశ్వర్ ప్రసాద్ ఐఆర్ఎస్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందచేశారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి



16లో..

## ప్రతి వాహనాన్ని తనిఖీ చేయండి ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 04, ప్రభాతవార్త*

అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినపుడు రిటర్నింగ్ అధికారి ప్రతి డాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్ అన్నారు. శనివారం జిడబ్ల్యుఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 106 వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కేంద్ర ఎన్నికల వ్యయ

# చేసిన పనులే శ్రీరామ రక్ష

మొదటి పేజీ తరువాయి :

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో వర్ధన్నపేట నియోజకవర్గం ప్రత్యేకత సాధించుకుంది. వరంగల్ నగరానికి దగ్గరగా ఉండటంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలను కలిగి ఉంది. గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆరూరి రమేష్ మూడోసారి తన అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. కాగా వర్ధన్నపేట నియోజకవర్గంలో వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, హసన్‌పర్తి, వరంగల్, ఐనవోలు మండలాల్లోని పలు గ్రామాలు వర్ధన్నపేట నియోజకవర్గంలోకి వస్తుండగా అభివృద్ధి పరంగా ఆరూరికి మంచి మార్కులే పడ్డాయి.



**నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలు...**

నియోజకవర్గ వ్యాప్తంగా 276 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నో ఏళ్ల నుంచి వెనుకబడిన నియోజకవర్గాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో వర్ధన్నపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సముచిత స్థానాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దళిత, గిరిజన బీసీ కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణాలు నిర్మించడంలో ఆయన ముందంజలో ఉన్నారు. నియోజకవర్గం అభివృద్దే తనకు ముఖ్యమంటూ ముందుకు సాగుతున్నారు.

**ఈ ఏడాది చేసిన అభివృద్ధి పనులు ఇలా...**

| పథకం | నిధులు(కోట్లల్లో) |
|---|---|
| పెన్షన్లు | రూ.865.56 |
| రుణమాఫీ | రూ.150.47 |
| రైతు బంధు | రూ.569.41 |
| ముఖ్యమంత్రి సహాయనిధి | రూ.25.82 |
| కళ్యాణలక్ష్మి | రూ.76.29 |
| చేపపిల్లల పంపిణీ | రూ.1.35 |
| గొర్రెల పంపిణీ | రూ.59.57 |
| విద్యుత్ సబ్సిడీ | రూ.293.0 |
| గురుకులాలు | రూ.195.58 |
| దళితబంధు | రూ.10.0 |

సుమారు ఈ ఏడాది జనవరి నుంచి రూ.2279 కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధి కోసం కేటాయించారు.

**ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు....**

జన్మనించిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం కోసం 2016 సంవత్సరంలో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ చైర్మన్ ఆరూరి విశాల్ ఆధ్వర్యంలో నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కంపెనీల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగింది. ఈ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భోజన సదుపాయంతో గ్రూప్-1, గ్రూప్-2, ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత






శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ద్వారా కూడా క్లాసులను ఇవ్వడం జరిగింది.

**కరోనా కష్టకాలంలో పేదలకు అండ...**

కరోన వైరస్ ప్రపంచాన్నే గడగడ లాడించింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధి కోల్పోయిన వారికి ప్రతి నెల నిత్యవసర సరుకులు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి సీ విటమిన్ కలిగిన పండ్లను పంపించడం జరిగింది. ప్రతి పేషెంటుకు ప్రభుత్వ ఆసుపత్రిలో కరోన బారిన పడిన ప్రతి వ్యక్తికి ఉచిత మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-అరచేతిలో వైకుంఠం చూపుతున్న కేసీఆర్**
**-తెలంగాణలో కుటుంబపాలన అంతం ఖాయం**
**-కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు**
**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల, నవంబర్ 4, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో పరకాల నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల నియోజకవర్గంలోని దామెర మండలంలోని ముస్తాలపల్లి, ఒగులాపూర్, ల్యాదెళ్ల, సింగరాజు పల్లి, తక్కళ్లపాడు, దమ్మన్నపేట, వెంకటాపూర్, కోగిల్వాయి గ్రామాల్లో విజయ భేరీ ఎన్నికల ప్రచారాన్ని గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్లు దాటినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు మంజూరు చేయలేదని, గ్రామాల్లో అర్హులైన వారిలో సగం మందికి ఆసరా పెన్షన్లు అందడం లేదన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందుతున్నారన్నారు. కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ, ప్రజలను మోసగిస్తున్నాడని ఆరోపించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద దళిత వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.



గ్రామాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ రాక్షస పాలన అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలని, తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇస్తే కేవలం కుటుంబ పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఊరిలో వాటర్ ట్యాంక్‌లను కట్టించింది కాంగ్రెస్ మాత్రమేనని, ఈ పదేళ్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాలనలో ఈ గ్రామాల్లో జరిగిన మేలు శూన్యం అని అన్నారు. ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కానీ, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తాం అని, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి తప్పే పార్టీ కాదు అని, ఆనాడు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఇచ్చిన తెలంగాణను అప్పులపాలు చేసి కేసీఆర్ కుటుంబం ఎదిగేందుకు స్వార్థానికి వాడుకుందే తప్ప సామాన్య ప్రజానీకానికి చేసింది ఏమీ లేదని అన్నారు. మాటలతో మోసం చేసే బిఆర్ఎస్‌ని నమ్మవద్దని. మాట తప్పని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023సందర్భంగా జిల్లాలో ఎన్నికల వ్యయ పరిశీలన నిమిత్త కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో జనగామ నియోజకవర్గంకు గన్నత్‌ఝూ ఐఆర్ఎస్, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు తులేశ్వర్ ప్రసాద్ ఐఆర్ఎస్‌లను కేటాయించారు. ఈసందర్భంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జనగామ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు గన్నత్ ఝూ ఐఆర్ఎస్, తులేశ్వర్ ప్రసాద్ ఐఆర్ఎస్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేశారు. ఈసందర్భంగా వారు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలైన్ సిస్టం, మీడియా సెంటర్, కంట్రోల్‌రూమ్‌లను తనిఖీ చేసి నిర్వహిస్తున్న రిజిష్టర్‌లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కమిటీలను వేసి ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిబదనల ప్రకారం విధులు నిర్వహిస్తు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని పరిశీలకులకు ఆయన వివరించారు. వారి వెంట ఈడీఎం దుర్గారావు, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ దామోదర్‌రావు, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ ఏఓ పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు షాక్

**బిఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు మాజీ ఎంపిటిసిలు చేరిక**

పరకాల, నవంబర్ 4, ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గంలో గ్రామ గ్రామాన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి భారీగా బిజెపిలో చేరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి చాకచక్యంగా వ్యవహరిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ దళిత వర్గాలను బిజెపిలో భారీగా చేర్చుకున్నారు. పరకాలలో అన్ని వర్గాల ప్రజలను ఐక్యమత్యం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను నిర్వీర్యం చేస్తూ ప్రజలలో ఒక చైతన్యం నింపి బిజెపి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తున్నారు. శనివారం పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు మాజీ ఎంపిటిసిలు నార్లపూర్ గ్రామానికి చెందిన బండ రవీందర్, ధనంజయ్, పరకాల మండలం, మల్లక్కపేట, గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి దూమల కిషోర్, అదేవిధంగా పెద్ద రాజుపేటకు చెందిన ముదిరాజులకు, యూత్, నాయకులకు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బిజెపి నాయకుడు, గొర్ల కాపరుల సంఘం చైర్మన్ రాజయ్యయాదవ్ పార్టీలో చేరిన గువ్వ శరత్, గువ్వ గణేష్, యాట శ్రీకాంత్, గువ్వ తిరుపతి, వీర్ల రాజు, పల్లె రాజేష్, పాలకుర్తి అఖిల్, బొచ్చు శ్రీకాంత్, గువ్వ అనిల్, గువ్వ రాజేష్, గువ్వ దీక్షిత్, దామ అనిల్‌లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందరభంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళిప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంతిలాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, సీనియర్ నాయకులు, పట్ల వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, పట్టణ అధ్యక్షులు మార్త భిక్షపతి, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కృల విజయ్‌కుమార్, సురేష్, పట్టణ ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, మారేడు కొండ భాస్కరచారి, మామిండ్ల సారంగపాణి, దార్న నారాయణదాసుపాల్గొన్నారు.



# చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

**ఖానాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మంగళవారిపేట సమీపంలో ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును వరంగల్ జిల్లా సిపి అంబర్ కిషోర్ ఐపీఎస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి సౌకర్యాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షున్నంగా పరిశీలించాలని స్వయంగా సీపీ దగ్గర ఉండి కొన్ని వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టువద్ద సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బుదరావుపేట గ్రామ పరిధిలో ఉన్న జిల్లా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటు చేసి



సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట నర్సంపేట ఏసీపీ తిరుమల్, దుగ్గొండి సీఐ కిషన్, ఎస్ఐ మాధవ్‌గౌడ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల కుటుంబం మాది ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

### -బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

శనివారం బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతి కన్నాయిగూడెం మండలంలో తుపాకులగూడెం నుండి లక్ష్మీపురం, రాజన్నపేట, గూరేవుల, ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, చింతగూడెం, ఏటూరు, సింగారం, కంతనపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో అన్ని వర్గాల ప్రజలు మహిళలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతికి బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతి అమరవీరుల స్థూపాలకు నివాళులు అర్పించారు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ .. తమ అమ్మనాన్నలు ప్రజల కోసం ఉద్యమం చేస్తూ అమరులయ్యారని, చిన్నప్పటి నుండి తను ఎన్నో కష్టాలు పడ్డానని, చివరికి తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వచ్చిందని ప్రజలు అలోచించి తనను మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. తాను నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ జా నివితం ప్రజలకు అకితం చేస్తానని అన్నారు. పలు గ్రామాల్లో వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, కన్నాయిగూడెం మండల అద్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, రైతు బంధు సమన్వయ సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు పళ్ల బుచ్చయ్య, బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను వీడనున్న ఆదివాసీ నాయకులు

### -కాంగ్రెస్ గూటికి మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పోడెం శోభన్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ములుగు జిల్లాలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతుంది. కారును వీడి పలువురు ఆదివాసీ సంఘం ముఖ్య నాయకులు హస్తం గూటికి భారీగా వలస వెళ్తున్నారు. ఇప్పటికే ఏజెన్సీ గ్రామీణ ప్రాంతీఆల నుండి పలువురు వార్డు సభ్యులు హస్తం గూటికి చేరారు. హస్తం గూటికి మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పోడెం శోభన్ చేరనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సర్వాయి గ్రామానికిచెందిన పోడెం శోభన్ 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేశారు. 2005వ సంవత్సరంలో సర్వాయి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా పనిచేశారు. ఉమ్మడి ఏటూరునాగారం మండలం తుడుందెబ్బ అధ్యక్షుడిగా ఆరు సంవత్సరాలు పనిచేసి ప్రస్తతం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ ఆదివాసీ ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ఉద్యమిస్తున్నారు. మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా పనిచేశారు. నిరంతరం ప్రజలలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి అందరి మన్ననలు పొందుతున్నారు. ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు పాల్పడలేదు. ఎలాంటి లావాదేవీల జోలికి పోలేదు. పూర్తిగా నష్టపోయారు. ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదు. అద్దె ఇంట్లో ఉంటూ దుర్భత జీవితం గడుపుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లేదని కారును విడిని హస్తం గూటికి చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు హస్తం గూటికి చేరకుండా నాయకులను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# పరకాలలో బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం

**పరకాల, నవంబర్ 4, ప్రభాతవార్త**

పరకాలలోని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఒంటెరు సారయ్య ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని గడపగడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడవసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. పరకాల మున్సిపల్ రెండో వార్డు నుంచి మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని పట్టణ అభివృద్ధికి తోడ్పాడాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొచ్చు బిక్షపతి, ఒంటేరు గోపి, బొచ్చు వెంకటేష్, అనిల్, శంకర్, బొచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

**15వ వార్డులో..**

రాభోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ప్రచారాన్ని 15వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని వాటిని



సఫలీకృతం చేసే విధంగా అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని చెప్పారు. అభివృద్ధి కొనసాగాలంటే రాభోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, సమన్వయ సభ్యులు, మాజీ కౌన్సిలర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అధ్యక్షుడు కార్యదర్శి వార్డు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### తరలిస్తున్న ఎండుగంజాయి పట్టివేత



**చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. మండల పరిధిలోని అమీన్‌పేట గ్రామ సమీపంలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. నెక్కొండ నుండి నర్సంపేటకు వెళుతున్న ఓ ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించాన్నారు. వారిని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద 15 కిలోల ఎండు గంజాయి లభించిందన్నారు. మహారాష్ట్రకు చెందిన సచ్చిన్, సుభాష్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేష్‌లోని పలసా నుండి ట్రైన్‌లో నెక్కొండ రైల్వే స్టేషన్‌కు చేరుకొని అక్కడి నుండి నర్సంపేట మీదుగా వరంగల్‌కు వెళుతున్నార న్నారు. దీని విలువ రూపాయలు 3లక్షల 75వేలు ఉంటుందన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. చాకచక్యంతో తనిఖీలు చేపట్టి గంజాయిని స్వాధీనం చేసుకున్న సిఐ హతిరామ్‌ను, ఎస్ఐ మహేందర్, సిబ్బందిని నర్సంపేట ఏసిపి తిరుమల్ అభినందించారు.

### రెండో రోజు మూడు నామినేషన్లు దాఖలు

**నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**



శాసన సభ ఎన్నికల నామినేషన్ల పర్వంలో భాగంగా శనివారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను అందజేశారు. వీరిలో ముష్కె అమర్, నూనె అనిల్‌కుమార్, బాషబోయిన సురేష్‌లు ఇండపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.

### బిఆర్ఎస్ యూత్ కమిటీ ఎన్నిక



**రాయపర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని కొలనుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం నూతన కమిటిని శనివారం మండల ఎన్నికల ఇంచార్జి గుడపూడి గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కమిటీ గౌరవ అధ్యక్షునిగా పనికర నాగరాజు అధ్యక్షునిగా మిట్టపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా గజ్జి అనిల్, ఉపాధ్యక్షునిగా మాచర్ల శ్రీనివాస్, కోశాధికారిగా నాగాండ్ల మహేందర్, ప్రచార కార్యదర్శిగా గాదారి మహేందర్‌లు ఎన్నికయ్యారు. వీరికి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగల నర్సయ్య పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి శ్రీనివాస్, పార్టీ నాయకులు, కొండ్ర వెంకన్న, గజ్జి వీరయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు -గారెపల్లిలో దుద్దిళ్ల శ్రీనుబాబు విస్తృత ప్రచారం**

**కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గారెపల్లి వ్యాపార కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులతో కలిసి వ్యాపార కూడలిలలో కాంగ్రెస్ పార్టీ శ్రీధర్‌బాబుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలు ప్రజల్లో బలంగా ఉన్నాయని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని వివరించారు. మాట ఇస్తే తప్పని పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కావున అన్ని వర్గాల వారు బాగుపడాలంటే అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి,



శంకరాంపల్లి, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మజీద్, గడవేని దేవేందర్, పసుల మొగిలి, కొట్టె ప్రభాకర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, బొద్దు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన రుద్రారం నాయకులు



**మల్హర్‌రావు, నవంబర్ 4, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో ఇటీవల పార్టీ వీడిన కాంగ్రెస్ నాయకులు తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన పొట్ట హరీష్ బాబు, కంబాల శంకర్, మంతెన సూర్య కిరణ్, పేట రాజేందర్, కంబాల లక్ష్మణ్, వడ్లకొండ రాజబాబు, సింగనవేన శ్రీశైలం తదితరులను కండువా కప్పి పార్టీలోకి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, నాయకులు దనావునేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు ఏకమై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

**-బిఎస్‌పి అభ్యర్థి గుండాల**

**చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**

సమాజంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాలంతా ఏకమై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బిఎస్‌పి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం బిఎస్‌పి బైక్ ర్యాలీ చేపట్టారు. స్థానిక శివాలయం వద్ద పూజలు నిర్వహించి ర్యాలిని ప్రారంభించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బహుజనులకు రాజ్యాధికారం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బిఎస్‌పి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఉచిత పథకాలు, ఎన్నికల జిమ్మిక్కులకు త్వరలోనే ముగింపు పలుకుతామన్నారు. ఎలాంటి వివక్షత లేని అట్టడుగు స్థాయిలో ప్రతి కుటుంబాన్ని బాగుచేయడమే తమ లక్ష్యమన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య,



ఉపాధి రంగాలకు బిఎస్‌పి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దీనిపై కార్యకర్తలు నాయకులు ప్రజలను చైతన్యవంతం చేసి బిఎస్‌పి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి సాగర్, ఒంటరి రాములు, గజ్జి దయాకర్, మాసాని రమేష్, మహిళా కన్వీనర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**



మండలంలోని బిఆర్ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ ఎన్నికల ఇంచార్జి రైతుబంధు సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిని రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కోనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగ ల రాజ్‌కుమార్, గ్రామ సర్పంచ్ వెల్దె సుజాత సారంగం, ఎంపిటిసి గుండాల మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొమ్మిదేండ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వారికి వివరించారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలు వస్తాయని ఇందుకు ప్రజలు మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బానాపురం రాజేందర్, కొడగాని రాజీరు, అనుముల రవి, అనిల్‌యాదవ్, కల్లెపు నర్సయ్య, మైదం పోషాలు తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని బోజర్వు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.

## పట్టుసాగుతో అధిక దిగుబడులు

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త**

రైతులు పట్టుసాగుతో అధిక దిగుబడులు వస్తాయని ప్రాంతీయ పట్టు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త రాఘవేంద్ర అన్నారు. మండలంలోని గిర్నిబావి, తొగర్రాయి గ్రామంలో శనివారం పట్టు రైతులకు పంట నష్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఉండాలన్నారు. పట్టు పరిశ్రమ పంటలపై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పట్టు పంటలతో మేలైన పంటలు అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడిఏ అనసూయ, ఎస్సోలు, సంజీవరెడ్డి, అరవింద్ రైతులు నర్సింహరెడ్డి, కృష్ణ, మల్లయ్య, విజేందర్, శ్రావణ్, మోహన్, రాజ్‌కుమార్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బహుజన సేన మద్దతు



**కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో జరిగిన బహుజన సేన సమావేశంలో బహుజన సేవన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాసు కె.యాదవ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం వ్యాప్తంగా బీసీ కులాల నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో ఉన్నవారిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, అక్కినవేని సమ్మయ్య ముదిరాజ్, ప్రసాద్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు కాటారపు రాజమౌళి గౌడ్, ముక్కెరపు పూర్ణ, చంద్ర గౌడ్, తిరుపతి గౌడ్, దేవరపల్లి నవీన్, గద్దం వెంకటేష్, దేవరపల్లి నవీన్, గద్దం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం మండలంలో ఊపందుకున్న హస్తం పార్టీ

**-హస్తం పార్టీలో కొనసాగుతున్న వలసల పర్వం**

**-యామన్‌పల్లి నుండి బిఆర్ఎస్ నాయకులు పలువురు చేరిక**

**-కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు**



**మహాముత్తారం, నవంబర్ 4, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా ఊపందుకుంది. ఇప్పటికే ఆయా పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. శనివారం యామన్‌పల్లి, దౌత్‌పల్లి నుండి సుమారు 20మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీధర్‌బాబు నామినేషన్

**కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు మంథని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్ నామినేషన్ పత్రాలను శ్రీధర్ బాబు అందజేశారు. వారితో పాటు పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్యతో పాటు తదితరులు ఉన్నారు.




# ప్రైవేటు విద్యాలయాలకు అండగా ఉంటా

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి**





ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
పార్లమెంట్‌లో ప్రైవేటు విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు కృషి చేస్తానని ప్రైవేటు విద్యాలయాలకు రాయితీలు అందేలా చూస్తామని అవసరమైతే వారి తరుపున పోరాడుతామని విద్యాలయాలకు స్కాలర్‌షిప్స్ సక్రమంగా అందేలా చూస్తామని రాష్ట్ర ప్రణాళికల సంఘం వైస్ చైర్మన్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది ఎస్వీ కన్వెన్షన్‌హాల్ నందు 2500మంది ప్రైవేటు టీచర్లతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా ఉంటామని సమాజంలో అన్ని వర్గాల గౌరవం పొందేది కేవలం ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. నగరంలో ఉపాధి కల్పనకు ఐటి టవర్ ఏర్పాటు, ఉద్యోగ, ఆర్థిక, ఆరోగ్య భద్రతకు హామి ఇస్తున్నానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు హౌజింగ్ సొసైటి ద్వారా మేలు జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వడుప్సా అధ్యక్షులు సతీష్, కాకతీయ విశ్వవిద్యాలయాల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, ప్రైవేటు జూనియర్ కళాశాలల అధ్యక్షులు రామ్మూర్తి, ట్రస్మా జిల్లా గౌరవ సలహాదారు రమేష్‌రావు, రవీంద్రనాద్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేష్, ముక్తీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావిభాగంలో వెంకటేశ్వర్లుకు డాక్టరేట్



ఎద్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :
కేయూ విద్యావిభాగం పరిశోధకుడు వెంకటేశ్వర్లు భూక్యకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు ఎ స్టడీ ఆఫ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ వాల్యూస్ అండ్ వాల్యూ ఓరియంటేషన్ ఎమాంగ్ టీచర్స్ ఆఫ్ ట్రైబల్ కమ్యునిటీస్ ఇన్ ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్స్ అనే అంశంపై ఆచార్య డి.రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లుకు పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు విద్యార్థి సంఘం నాయకులు అభినందించారు.

## పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కె.వీరస్వామికి సన్మానం



ఎద్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :
కేయూలోని పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా నియామకమైన డాక్టర్ కె.వీరస్వామి కి కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి సన్మానించారు. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ కేయూలో కాంట్రాక్టు అధ్యాపకులు కూడా పదవులు ఇచ్చిన ఉపకులపతి ప్రొఫెసర్ టి.రమేష్, రిజిస్ట్రార్ ప్రొ.శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘ నాయకులు డాక్టర్ కె.మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ సత్యనారాయణ, శశిధర్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలు అందించిన నాయిని



ప్రభాతవార్తప్రతినిధి- సుబేదారి:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నాయిని రాజేందర్‌రెడ్డి రిటర్నింగ్ అధికారికి రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మొదటి సెట్‌లో నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావ్‌దల్వి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, పిసిసి సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. రెండవ సెట్ నామినేషన్‌లో పిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ మీర్జా అజిజుల్లాతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి అబ్జర్వర్ సంజయ్‌జగిర్దార్, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఏఐసిసి ఎంసి డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ ఎస్‌సి డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, నాయకులు రాయపురపు సాంబయ్య, నల్ల సత్యనారాయణ, మాడిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా నిలిచిన యాదవ సంఘం



రాయపర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త
మండల యాదవ సంఘం నాయకులు పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం పలువురు సభ్యులు శనివారం పెద్ద వంగర పర్యటనలో మంత్రిని పెద్ద వంగర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయం కోసం పనిచేస్తానని హామి ఇచ్చారు. ఇందుకు మంత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బందెల బాలరాజు, మర్రి వెంకటేశం, బండి లింగయ్య, చందు మల్లేష్, కాసరబోయిన రాజు, కాసరబోయిన కుమార్, కుంట రాంబాబు, వేణుమాదవ్, పయ్యావుల కుమార్, చందురాము, చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**-కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి**



రాయపర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు నాగుల రాంబాబు మాజీ అధ్యక్షులు బక్కతట్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి కుంటిలింగయ్య, మాజీ ఉపాధ్యాయులు వేల్పుల రాజు, కసరబోయిన శ్రీను, కసరబోయిన సంపత్, ఎర్రబోయిన సాయిలు, లింగంపెల్లి రాజు, నాగుల రాజు, కుంట సోమయ్య, కోసాని బిక్షం, కాసరబోయిన కుమారస్వామి, బక్కతట్ల లింగయ్య, సీనియర్ బక్కతట్ల వెంకన్న, మనుబోతుల సాయిలు, బూరికి వెంకన్న ఆసరబోయిన సుధాకర్, దాసరి రాజ్‌కుమార్, ఉడుత రాజు, ఉడత కుమర్ శనివారం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆమె కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, కోతి వీరన్న, మచ్చ నీలయ్య, సరికొండ కృష్ణారెడ్డి, ఎండి అఫ్రోజ్, గబ్బెట బాబు, కుంట రమేష్, గారె బిక్షపతి, మచ్చ రమేష్, మునీత పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఆశీర్వదించండి

**-పరకాల రూపురేఖలు మారుస్తా -నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తా -బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు**



పరకాల, నవంబర్ 4, ప్రభాతవార్త
నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించండి పరకాల రూపురేఖలు మారుస్తానని ఇక్కడి సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, అభివృద్ధి చేసి చూపిస్తానని పరకాల నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి పగడాల కాళీప్రసాదరావు అన్నారు. శనివారం పరకాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పింఆచరు. అనంతరం డాక్టర్ కాళీప్రసాద్‌రావు పట్టణంలో బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ రతన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గొర్ల కాపర్ల సంఘం చైర్మన్ రాజయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్‌రావు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో తనకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపెడుడతానని తెలిపారు. ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని బిజెపి రాష్ట్రంలో జెండా ఎగుర వేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, దేవునూరి మేఘనాథ్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, కో కన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంతిలాల్, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ మేకల రాజవీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపిటిసి శ్రీమతి బయ్య రామరాజు, ఆత్మకూరు మండలాధ్యక్షుడు ఇరుసడ్ల సదానందం, నడికూడ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్‌కుమార్, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, పట్టణ ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, మారేడుకొండ భాస్కరాచారి, మామిండ్ల సారంగపాణి, దారుణ నారాయణదాసు, బలబద్ర రాజు, చెరుపల్లి సునీల్, ఒంటేరు వీరేష్, బొచ్చు దయాకర్, బొచ్చు సుమన్, మంద రామేశ్వర్ పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**- మాజీ ఎమ్మెల్యే దొంతి**

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

ఒకరికి ఒకటని, ఒకటి ఐదుగురికి అంటూ పూటకో మాట చెప్పిన బిఆర్ఎస్ నేతలు ఏ ఒక్కటి అమలు చేయక దళితులను మోసం చేశారని అలాంటి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమం చేపట్టారు. ముందుగా కాలనీలో దొంతికి దళితులు ఘనంగా స్వాగతించారు. కాలనీకి చెందిన కుల పెద్ద బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కందిక సునిల్, కందిక పృద్విరాజ్‌తో పాటు చెన్నారావుపేటలో కుండె కుమారస్వామి, ఎడ్ల మురళి, అల్లాడి నారాయణ, సూత్రపు సుధాకర్‌తో పాటు సుమారు 70 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొంతి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పటికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా జీవోలు తెచ్చారు తప్పా ఏ ఒక్కటి అమలు జరుగలేదన్నారు. ఇలాంటి ప్రభుత్వ వైఫల్యాలను పాతరేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్



పార్టీకి పాలించే ఒక అవకాశం ఇవ్వాలని దొంతి వారికి విజ్ఞప్తి చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, కందిక ప్రవీణ్, లక్క విజేందర్‌తో పాటు నాయకులు,పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం బలోపేతం

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైనది సంక్లిష్టమైదని ప్రజలు తమ మోటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్, మహారాష్ట్ర అడీషనల్ డీజీపీ లక్ష్మినారాయణ అన్నారు. కన్స్యూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కుల ఆవశ్యకతపై ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఓటర్లను చైతన్య పరుస్తూ రూపొందించిన కరపత్రాన్ని కన్స్యూమర్స్ కౌన్సిల్ ప్రతినిధులు, జెడి ఫౌండేషన్ ప్రతినిధులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ప్రతినిధులతో



కలిసి జెడి ఆవిష్కరించారు. నర్సంపేట మండలం గుంటూరుపల్లిలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం కన్స్యూమర్స్ కౌన్సిల్ ప్రతినిధులతో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ముందు వినియోగదారుల మండలి ఇలాంటి చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. తనవంతుగా ట్విట్టర్ ఖాతాలోను ఈ అంశాన్ని కరపత్రాలను షేర్ చేస్తామని అన్నారు. తన వంతుగా ట్విట్టర్ ఖాతాలోను ఈ అంశాన్ని కరపత్రాలను షేర్ చేస్తానని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్స్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రావణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, యాదగిరి వెంకటేశ్వర్లు, శ్రావణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశ్వర్లు, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేములపల్లి రాజు, తూటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, ప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే మళ్ళీ పట్టం కట్టనున్న ప్రజలు



నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

అభివృద్ధికే మళ్ళీ ప్రజలు పట్టం కట్టనున్నారని 20వ వార్డు అధ్యక్షులు రావుల ఉమారాణి సతీష్ అన్నారు. నర్సంపేట అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు మరియు నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసమై శనివారం 20వ వార్డు అధ్యక్షులు రావుల ఉమారాణి సతీష్ మరియు కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇన్చార్జి బండి రమేష్, బిఆర్ఎస్ నాయకులు నల్ల మల్లారెడ్డి, సట్ల వీరయ్య, పులిగిల్ల యాదగిరి, నిమ్మనబోయిన రమేష్, జె.నరేష్, తౌటి శ్రీకాంత్, రమేష్, రావుల చందు, టీ.విజయ్, ఎం కిషోర్, బాబ్లు, మహిళా నాయకులు చిప్ప మంజుల, కౌసల్య, పావని పాల్గొన్నారు.

# 10వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

పట్టణలంఓని 10వ వార్డులో ఇంటింటా ప్రచారం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నిర్వహించారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్నటువంటి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గంలోఉన్నటువంటి వనరుల మీద వసతుల మీద పెద్ది సుదర్శన్ రెడ్డికి అవగాహన ఉన్న నాయకుడు. ఈ కార్యక్రమంలో వార్డులోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ వీర అభిమానులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనివాస్, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, ఆరేపల్లి బాబు, గ్యార శ్రీకాంత్, శ్రీరామోజు రాము, అవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలైకి ఆర్టీసీ కొత్త బస్సులు సిద్ధం

**-నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి**

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు అద్దె బస్సు ప్రతిపాదికన టీఎస్ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసినట్లు ఆర్టీసీ స్థానిక నర్సంపేట డిపో మేనేజర్ కె.ప్రసూనలక్ష్మి శనివారం ఇక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భగంఆ ఆమె మాట్లాడుతూ ఇటీవల 700లకు పైగా కొత్త సూపర్ లగ్జరీ బస్సులను ఆర్టీసీ సమకూర్చుకుంది. సుశిక్షితులైన డ్రైవర్లతో భద్రమైన ప్రయాణానికి అవకాశం కల్పిస్తుంది. ఇట్టి బస్సులో టీవీ సౌకర్యం, సెల్ ఫోన్ చార్జింగ్ పాయింట్స్ కలవు. ఇద్దరు 10 సంవత్సరాల వయసులోపు గల మణికంఠ స్వాములు, ఇద్దరు వంట మనుషులకు మరియు సామాన్లు సర్దేందుకు ఇక వ్యక్తి సీటు లేకుండా ఉచితంగా ప్రయాణించవచ్చు అని ఆమె తెలిపారు. ఒకక బస్సు లేదా అంతకంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురు స్వామికి లేదా బుక్ చేసిన వ్యక్తికి ఆ బస్సుపై రూ.300లు కమీషన్ సైతం ఇస్తున్నట్లు ఆమె ప్రకటించారు. శబరిమలకు వెళ్లి వచ్చే దారిలో ఇతర పుణ్యక్షేత్రాలను కూడా దర్శించుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9959226052 నంబర్‌ను సంప్రదించవచ్చని డీఎం ప్రసూనలక్ష్మీ తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిజెపి మండల అధ్యక్షుడు

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి నరేందర్‌రెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటే బిజెవైఎం జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి రత్నాకర్, శక్తి కేంద్రాల ఇంచార్జి లెంకాలపల్లి రాజు, బూత్ అధ్యక్షులు బల్గూరి మహేందర్, రెడ్డబోయిన బాలకొమురు, భూక్యగణేష్, మేర్గు కుమారస్వామి, దేనబోయిన రజినీకాంత్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మండలంలోని పదహారు చింతల్‌తండా గ్రామంలో వార్డు సభ్యులు బానోతు కిషన్‌నాయక్ బానోతు శంకర్, భద్రియా, బాబు, తిరుపతితో పాటు మరికొంత మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, మొగిళి వెంకటరెడ్డి, మంద యాకయ్యగౌడ్, రమేష్‌యాదవ్, తప్పెట రమేష్, అందె వెంకటేశ్వర్లు, బాసాని రమేష్, మహబూబ్‌సింగ్, ధన్‌సింగ్, నర్సునాయక్ తదితరులు ఉన్నారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగల విశ్వరూప మహాసభ కరపత్ర ఆవిష్కరణ



నర్సంపేట, నవంబర్ 4, ప్రబాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగల విశ్వరూప మహాసభ కరపత్ర ఆవిష్కరణ చేశారు. స్థానిక వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఎంఎస్ఎఫ్ నర్సంపేట డివిజన్ కన్వీనర్ చింత సిద్దు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నేత, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి కళ్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ఎంఆర్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి నర్సంపేట నియోజకవర్గ కో ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాలలో జనాభా తమాషా ప్రకారం సమాన వాటా పంపిణీ జరగాలంటే ఎస్సీ వర్గీకరణ తప్పనిసరి వర్గీకరణ ఆవశ్యకతను వివరించి దీనికి మంద కృష్ణ మాదిగ 29 సంవత్సరాలుగా పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. ఎంఆర్పిఎస్ ఉద్యమ పోరాటం వల్ల సాధించిన సంక్షేమ పథకాలను తెలియజేసి వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్దత కల్పించాలనే డిమాండ్‌తో నవంబర్ 11న లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహించారు. ఈ మమా సభకు ముఖ్య అతిథిగా దేశ ప్రదానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నందున మన జాతి ఆవేదను చాటి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. మన భవిష్యత్తు కొరకై విశ్వరూప మహాసభకు ప్రతి ఒక్కర తరలిరావాలని పిలుపునిచ్చి అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నాయకులు మాదాసి బాబు మాదిగ, వేల్పుగొండ రాజు మాదిగ, గుండేటి వీరేశ్ మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు పరికి విజయ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు సురేష్, ప్రవీణ్, నవీన్, చంటి, గంగా, ప్రియాంక, అమూల్య, రచన, నవ్య, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గపు పాలనను అంతం చేయాలి

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కొనసాగిన బిఆర్ఎస్ దుర్మార్గపు పాలనను ప్రజలు అంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హస్తం 6 గ్యారంటీ పథకాల అభయహస్తంగా ప్రజలకు వివరిస్తూ 16, 22, 23, 24 డివిజన్‌లలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియా మకాల రోసన అమరుల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం దగాచేస్తూ ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపిందని, కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, అమరులు కలలు కన్నా తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కనపడుతుందని, ప్రజలం దరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మాదాసి రవి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేష్, మెరుగు సాంబయ్య, దండెం రతన్ కుమార్, నూనె పద్మ, బాణాల ప్రసన్న, ఇస్లావత్ పద్మాభాయ్, దేశి లక్ష్మి, మసూద్ బేగ్, అయూబ్ ఖాన్, శ్రీరామోజు మురళి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వెంకన్నను బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించి కేసిఆర్

కాసానితో కలిసి వెళ్లిన వెంకన్న ముదిరాజ్



ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రానికి చెందిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముదిరాజ్‌ను ఎర్రవెల్లి ఫాం హౌజ్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కేసిఆర్ సమక్షంలో టిడిపిని వీడి బిఆర్ఎస్‌లోకి చేరుతున్న సమయంలో ఏర్ల వెంకన్నకు సైతం సిఎం కేసిఆర్ నుండి ఆహ్వానం వచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన తన అనుచరులతో హైదరాబాద్ వెళ్లి జ్ఞానేశ్వర్ ముదిరాజు తో కలిసి ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు కృషి చేయాలని సిఎం కేసిఆర్ సూచించినట్లు వెంకన్న ప్రభాతవార్త వార్తకు తెలిపారు.

## IIన మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ

ఎస్సీ ఉపకులాల జాతీయ అధ్యక్షులు గజవెల్లి గణపతి

ఎస్సీ ఉపకులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు



ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ కరపత్రాలను ఎసీ స ఉపకులాల జాతీయ అధ్యక్షులు గజవెల్లి గణపతి, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మాస్టన్ హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు బుద్దుల, రమేష్, గోసంగి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కొయ్యడ పవన్, బేడా బుడగ జంగాల హక్కుల జిల్లా నాయకులు నీలం రవి, డెక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గౌరారపు రత్నం, చిందు హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం చిరంజీవి, ములుగు జిల్లా ఎమ్మార్పీ, ఎంఎస్‌పి సమన్వయ కర్త నెమలి నర్సయ్య మాదిగలు కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 29 సంవత్సరాల నుండి మాదిగ, ఉపకులాలకు సామాజిక న్యాయం ప్రకారం జనాభా దామాషా ప్రకాంర రాజ్యాంగ ఫలాలు రిజర్వేషన్‌లను పెంచాలని అన్నారు. విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక సంక్షేమ రంగాల్లో అంత్యంత వెనుకబడిన చిందు, డెక్కలి, మాస్టన్, బేడా బుడగ జంగం, మోచి పాకి, మిత్తల్ అయ్యగారు, గోసంగి, నేతకాని తదితర 57 ఉప కులాలు ఉన్నాయని తక్షణమే పార్లమెంట్‌లో వర్గీకరణ చట్టం చేసి ఉపకులాల న్యాయం చేయాలని వాడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఆదినారాయణ, శ్రీను, కిరణ్, సుధాకర్, తరుణ్, పవన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కారును తనిఖీ చేసిన పోలీసులు



ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్తున్న రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వాహనాన్ని జంగాలపల్లి సమీపంలో పోలీసులు తనిఖీ చేశారు. వాహన తనిఖీకి మంత్రి పూర్తిగా సహకరించారు. తనిఖీ పూర్తయ్యే వరకు కారు దిగి వేచి చూశారు. అనంతరం హైదరాబాద్ తరలి వెళ్లారు.

## ములుగులో బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపు ధీమా

ములుగు అభివృద్ధే తనను గెలిపిస్తుందంటున్న అభ్యర్థి

ములుగు జిల్లాలో కోట్లాది రూపాయ లతో అభివృద్ధి

జిల్లా ఏర్పాటు, ఏటూరునాగారం డివిజన్, ఫైర్ స్టేషన్

మల్లంపల్లి మండలం ప్రకటన, 28 రకాల సంక్షేమ పథకాలు

ములుగు లో కులాల సమీకరణ, కూడగట్టుకుంటున్న నాగజ్యోతి

భారీ మెజార్టీతో గెలుపు ఖాయమంటున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



ములుగు, నవంబర్ 4, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి, రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి అనుకూలంగా మారనున్నాయి. ఈ సారి తమ అభ్యర్థిని ములుగు ప్రజలు ఖచ్చితంగా తమను గెలిపిస్తారని ఆ పార్టీ వర్గాలు అంటున్నారు. నియోజకవర్గంలో కళ్లముందు కనిపించే అభివృద్ధిని చూసి నాగజ్యోతికి ఓటు వేస్తారని పేర్కొంటున్నారు. ములుగు జిల్లాలో జరిగినా అభివృద్ధి, కేసిఆర్ పథకాలు తమ అభ్యర్థిని గెలిపిస్తాయని ధీమాను అభ్యర్థితో పాటు, పలువురు ఇంచార్జీలు, జిల్లా పరిధిలోని నాయకులు వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్లి తమ అభ్యర్థిని గెలిపించుకుంటామని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముందస్తుగానే ములుగు బిఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతి పేరును ప్రకటించారు. ఆమెను గెలిపించుకునేందుకు మూడు మండలాలకు ఒక్క ఇంచార్జీ చొప్పున కేటాయించి, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్‌గా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి తోడుగా రెడ్కో ఛైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబులు సమన్వయంతో ఆయా మండలా ఇంచార్జీలతో నాగజ్యోతికి గెలుపుకు ప్రణాళికలు రూపొందిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేసిఆర్ పథకాలను, మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ నాగజ్యోతికి ఓటు వేయాలని పలువురు నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. నాగజ్యోతి ఎక్కడికి వెళ్లి ప్రజలు బ్రహ్మరథం పడుతుండటంతో బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులో ఉత్తేజం నెలకొంది. ఎలాగైనా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించి సిఎం కేసిఆర్‌కు కానుకగా ఇస్తామని ముఖ్య నాయకులు పేర్కొంటున్నారు.

## పీహెచ్‌డి అందుకున్న కిషోర్ కుమార్‌కు పలువురి ప్రసంశలు



ఏటూర్‌నాగారం, నవంబర్ 4, ప్రభాతవార్త: ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన కాతా యాదగిరి మణెమ్మ దంపతుల కుమారుడైన కాతా కిషోర్ కుమార్ పీహెచ్‌డి అందుకున్న సందర్భంగా పలువురు ప్రసంశించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో లర్నింగ్ మల్టీలేయర్డ్ న్యూరల్ నెట్‌వర్క్స్ యూజింగ్ జనెటిక్స్ ఆల్గో రిథమ్స్ అనే అంశంపై సిబిఐటి ప్రొఫెసర్ సురేష్ పబ్బోజు పర్యవేక్షణలో పీహెచ్‌డికి ఎంపికై అక్టోబర్ 31 మంగళవారం హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83 స్నానతకోత్సవం లో ఓయు వైస్ చాన్సెలర్ వి. రవీంధర్, అమెరికాకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ అడబ్ కంపెనీ సీఈఓ శాంతన్ నారాయణ్ గార్ల చేతుల మీదుగా పీహెచ్‌డి పట్టా స్వీకరించారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన పలువురు కిషోర్ కుమార్‌ను అభిందించారు. కిషోర్ కుమార్ విద్యాభ్యాసం ఏటూర్‌నాగారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరతగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ ఏటూర్‌నాగారం, బిఇ ఉస్మానియా హైదరాబాదు, ఎంటెక్ ఉస్మానియా హైదరాబాదులో పూర్తి చేశారు. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విభాగం లో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్నారు.

## ఆశ్రమ స్కూల్‌లను పటిష్ట భద్రత..!



-సెక్యూరిటీ గార్డ్‌తో పాటు ఎల్ట్రకానిక్ యంత్రాల వినియోగం

-జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు

-గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ పకడ్భందీ ఆదేశాలు

మేడారం, ప్రభాతవార్త : ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ స్కూల్‌లలో ప్రగతి, భద్రత చర్యలు చేపడుతున్నారు. స్కూళ్ళ ఆవరణ నుండి బాలబాలికలు గేటు దాటి బయటకు రాకుండా భద్రత చర్యలు తీసుకుంటున్నారు. ఐటిడిఏ పరిధిలోని ఉన్న అన్ని మండలాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నడుపుతున్న ఆశ్రమ స్కూల్స్ ఇక కట్టుదిట్టం కానున్నాయి. విద్యార్థులు బయటకు వెళ్ళితే తిరిగి పాఠశాలకు వెళ్తారో .. ఇంటికి వెళ్ళారా అనేది ప్రశ్నార్థకరంగా ఉండేది. పలు స్కూల్‌లలో అమ్మాయిలు నిర్వాహకుల అనుమతి లేకుండా వెళ్ళిపోయి నాలుగు, ఐదు రోజులకు తిరిగి పాఠశాలకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయాన్ని అదుపు చేసేందుకు గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఐటిడిఏ ద్వారా ఈ పనులను చేపడుతున్నారు. పాఠశాల గేట్‌లలో ఆవరణలో భాగం చెక్‌పోస్టు పనులు ముమ్మరం చేస్తున్నారు. కుడి ఎడమల రెండు గదులు ఇక్కడ సెంట్రింగ్ గార్డ్ ఉంటారు. ఎలక్ట్రానిక్ యంత్రాలు పనిచేస్తున్నారు. సీసీ కెమెరాల నడుమ నిఘా నేత్రం ఉంటుంది. విద్యార్థులు బయటకు వెళ్ళాలంటే బయోడెటా, ఆధార్‌కార్డ్ నమోదు ఉంటుంది. ఇవన్ని సరిగ్గా ఉండి ఎందుకు బయటకు వెళ్ళేది నమోదు అవుతుంది. ఇలాంటి భద్రత చర్యలతో విద్యార్థులు బయటకు వెళ్ళాలనేది భయపడుతున్నారు. నిర్వాహకులు అనుమతులు కూడా అవసరం ఉండదు. ఈ చెక్‌పోస్టుల పనులు పాఠశాలల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. ఐటిడిఏ పీవో ఆదేశాల మేరకు డీడీ పోచం ఏటీడీవో దేశీరాములు పనులను పరిశీలిస్తున్నారు. ఇక నుండి ఆశ్రమ స్కూల్‌లలో నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి.

## ప్రభుత్వ పథకాలకు నోచుకోని కులం అంటే అది వడ్డెర కులం



తాడ్వాయి ప్రభాతవార్త: తాడ్వాయి మండలం గ్రామం నార్లాపూర్ తెలంగాణ వడ్డెర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు పల్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వడ్డెర సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తురక వీరబాబు హాజరై, మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డెర్లు ఉన్న వారిని ఓట్ల వరకే ఉపయోగించుకొని ఎటువంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోని కులం అంటే అది వడ్డెర కులం అన్నారు. డీఎస్టీలో ఉన్న వడ్డెరలను బీసీలో చేర్చారు. కావున దీన్ని సవరించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అయితే మాకు మద్దతిస్తుందో ఆ పార్టీకే మా మద్దతు అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు ఆలకుంట రమేష్, మండల అధ్యక్షులు గండికోట నారాయణ, ఉపాధ్యక్షులు ఆలకుంట చిన్న కుల బంధువుల, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు అండ- అభివృద్ధే ఎజెండా

## ఎమ్మెల్యే చల్లాకు ఘన విజయం అందిస్తారు
## మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

*పరకాల, నవంబర్ 4, ప్రభాతవార్త*

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధే ఎజెండాగా సుపరిపాలన అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ అవకాశం ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కోరారు. ప్రజలకు బిఆర్ఎస్ పార్టీపై పూర్తి విశ్వాసం ఉందని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణం లోని 20వ వార్డు పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు,



కాలనీ వాసులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి కోసం ఆసరా పింఛన్లు, మహిళలకు కేసిఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలక్ష్మి, బీసీబంధు, దళితబందు, వికలాంగుల పింఛన్లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగింద న్నారు. పరకాల మున్సిపల్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి మౌళిక వసతుల కల్పన సీసీ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు అవసరమయ్యే పథకాలను ప్రవే శపెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూస్తున్న ఘనత కేసిఆర్‌దే అని అన్నారు. కొన్ని పార్టీల వారు అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ ఓట్ల కోసం వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి పింఛను లేని మహిళలకు నెలకు రూపాయలు 3వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరానికి రూపాయలు 16000 ఇస్తామని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధికి పట్టం కట్టాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నరు.

# తూర్పులో బిఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ

## వరంగల్ తూర్పులో కాంగ్రెస్‌లో ముస్లిం మైనార్టీల చేరికలు షురూ
## చాపకింద నీరులా కొండా రాజకీయ వ్యూహం
## ప్రతి గడపగడపకు ఆప్యాయంగా ప్రచారం

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 04, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజల తలరాత మార్చేది సురేఖమ్మ అని కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, సోదరీమణులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొండా సురేఖ, మురళీధర్‌రావులు మాట్లాడుతూ వివిధ కారణాలతో కాంగ్రెస్‌ను విడిచి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు సొంతగూటికి తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి





వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. ఈ ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. అసలు బిఆర్ఎస్ పార్టీ పేతల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా, లేక పార్టీ కోసం ఇచ్చాడో అర్థం కావడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలను పంచడం దారుమణమన్నారు. నియంత పాలనకు అంతమొందించి పేదల పార్టీ అయిన కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. వరంగల్ నగరం ఎప్పటి నుండో చిన్న వర్షాలకే ముంపునకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆ తర్వాత ఆ సమస్యను పట్టించుకోలేదని మండిపడ్డారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు, సోదరీమణులకు ఎల్లవేళలా అండగా నిలిచి ప్రతి మైనార్టీ నాయకులకు, కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తామని చెప్పారు. బిఆర్ఎస్ మోసపూరిత హామీలతో ముస్లిం మైనార్టీలను మోసం చేసిందని మండి పడానదరు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌లో జోరు ఉందని, అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, కాంటెస్ట్ కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించనున్న కేసీఆర్..!

## -పల్లా విజయం నల్లేరు మీద నడకా
## -భారీ మెజార్టీ దిశగా బీఆర్ఎస్
## - పొన్నాల లక్ష్మయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికై చరిత్ర సృష్టించనున్నారని పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని పొన్నాల లక్ష్మయ్య పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నాల మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే.. ఇంత రాజకీయ అనుభవం ఉన్న నేను చరిత్రలోనే నా లాంటి వారు మార్పు కోరుకున్నారంటే మీరు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మార్చాలనే విధానాన్ని బలంగా తీసుకున్న నిర్ణయంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని భావించి తీసుకున్న తన నిర్ణయాన్ని జనగామ ప్రజలు స్వీకరిస్తారు స్వీకరించారు అన్నారు.



ప్రజల మద్దతు కూడగట్టుకుని బీసీల రాజ్యాధికారంకోసం పొన్నాల ఉంటాడని, దొంగ సర్వేలు పైసలు వెచ్చించి చేయించారన్నారు. అన్నివర్గాల అభివృద్ధికోసం మార్పుకోసం గౌరవం కోసం మాత్రమే తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో పలు కార్యక్రమాలు చూసి అతని సిద్ధాంతాలు నమ్మి బీఆర్ఎస్‌కు వచ్చినా ప్రభుత్వం సొమ్ము ప్రజల చెంతకు చేరడమేది తన పాలనా ఎంతో గొప్పదనడానికి ఒక నిదర్శనం అన్నారు. అందుకే కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో 24గంటల కరెంటు ఇవ్వడం ఎంతో గొప్పవిషయం, దౌర్భాగ్యం ఏమంటే ఇక్కడ 24గంటలు కరెంటు ఇస్తు ఉంటే కాంగ్రెస్ ఐదు గంటలు ఇస్తాం అంటే ఏమిటో అర్థం కావడంలేదన్నారు. మెరుగైన వసతులు ప్రజలకు కల్పించే విధంగా ముందుండే వారు పొన్నాల లక్ష్మయ్య అని గుర్తుంచు కోవాలన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని, ఆ విజయం నల్లేరు మీద నడకేనని, భారీ మెజార్టీతో జనగామలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని దానికి మా కార్యకర్తలు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, ఖాజా ఆరీఫ్, జంగిటి అంజయ్య, గురు య్య, ఎండి.మజీద్, బుర్ర శ్రీనివాస్, ఎండి.షకీల్, ఎండి.సలీం, కూరపాటి మధు, మహేష్, జహంగీర్, ఫయాజ్, పిట్టల రాజేష్, అజామ్, కొండా కిరణ్, మహేశ్వరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వెస్తే చీకటి బతుకులు

## -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*పరకాల, నవంబర్ 4, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులు కమ్ముకుంటాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శనివారం గీసుగొండ మండలం ఆరెపల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ భారాసాలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కాని పథకాలపై మభ్యపెడుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో స్కాములే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవతోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అభివృదిధ జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే అధికంగా అభివృద్ధి చేసి చూపించామని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొట్ర రఘుపతిరెడ్డి, గ్రామ అధ్యక్షులు సిందె విజయ్, కార్యదర్శి తుమ్మనపల్లి నరేష్, ఉపసర్పంచ్ ఏకాంబ కమలాకర్, యూత్, ప్రెసిడెంట్ ఏకాంబ సురేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్‌దే విజయకేతనం

*నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త*



గల్లి నుండి హైదరాబాద్ రాజదాని వరకు అక్కడి నుండి డిల్లీ వరకు సర్వేలన్ని తెలంగాణలో రాభోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తేల్చి చెప్పడంతో హ్యాట్రీక్ ముఖ్యమంత్రి కేసిఆర్ అని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమైందని మెజార్టీ పెంచుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు, కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని అదేవిధంగా సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా నేరుగా ప్రజలకు చేరేవిధంగా చేయడమే తన లక్ష్యమన్నారు. ఎన్నికలు రాగానే కొంత మంది కొన్ని పార్టీలు ఆచరణకు సాధ్యం కాని హామీలను గుప్పించి ఓట్లను దండుకొని చేతులెత్తేసిన సంఘటనలు ఎన్నో చూశామని ఆయన గుర్తు చేశారు. రాభోయే ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పడేది కేసిఆర్‌దే అని ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు సేవ చేసేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు, స్థానిక జడ్పిటిసి పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన కెసిఆర్‌ను గద్దె దింపుదాం

## ..ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్

*ఎల్కతుర్తి నవంబర్ 4 ప్రభాతవార్త:*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశానికి హాజరైన ఉట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు ప్రభుత్వం పట్టించు కోలేదని ప్రభుత్వ విద్య సంస్థల్లో అనేకరకాల మౌలిక సదుపాయాలు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని కనీసం విద్యార్థులకు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ గాలికి వదిలేసారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలని నిత్యం పేద బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడుతున్న పార్టీలకే ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముంజ పూర్ణ గౌడ్, మాచర్ల రాజాగౌడ్, సురేష్, మండ సాయిప్రభాస్, సహర్ష్ తదితర సి.పి.ఐ నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**మొదటి పేజీ తరువాయి :**
పరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్ అన్నారు. శనివారం జిడబ్ల్యుఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 106 వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ షేక్ రిజ్వాన్ బాషా అమిత్ ప్రతాప్ సింగ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ ఎన్నికల వ్యయ పరిశీలన కార్యాలయంలో అభ్యర్థుల ఖర్చుల నమోదు వివరాలను



పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నాటి నుండి అభ్యర్థులు ఖర్చులను రికార్డుల్లో నమోదు చేయాలని, రికార్డుల నిర్వహణ ఎన్నికల ముగిసే వరకు కొనసాగాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు నామినేషన్ త్రాలు 2బిలను



రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించు కోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదే విధంగా ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాటు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహ కరించి ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని, ఒకవేళ ఏదైనా కాలంలో పూరించాల్సింది ఏమీ లేనపుడు లేదు/ వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినపుడు అనెగ్జర్ 19, ఫార్మ్ 26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫొటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే పార్టీ గుర్తులను తెలిజేశారా లేదా , మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటినీకి సంబంధించి సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్‌తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

**క్షేత్రస్థాయిలో చెక్‌పోస్టుల వద్ద వాహనాల పరిశీలన**

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు 106 నియోజకవర్గ పరిధిలోని అన్ లిమిటెడ్ వద్ద, లేబర్ కాలనీ, గొర్రెకుంట క్రాస్ వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్ బృందాల పనితీరు, వాహనాల తనిఖీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను నిరోధించడానికి గట్టినిఘా పెట్టాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషన్ అనిసుర్ రషీద్, జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సహాయ వ్యయ పరిశీలనాధికారి మానస, డిపిఆర్‌ఓ ఆయూబ్ అలీ, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 04, ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్సీ, శాసన మండలి డిప్యూటీ చైర్మన్, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఎన్నికల ఇన్‌ఛార్జి బండా ప్రకాశ్, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం 32, 33, 34, 35, 36, 39 డివిజన్ల వారీగా 100 ఓట్ల బాధ్యులతో ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో బండా ప్రకాశ్, ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపు నేని నరేందర్, ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా మాట్లాడారు. ఎన్నికల్లో అనుస రించాల్సిన వ్యూహాల పట్ల ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బండా ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా సాగు తున్నదని మనం కార్య కర్తలుగా నిరంతరం ప్రజలో కేసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించా లన్నారు. ఎమ్మెల్యే నరేందర్ ఈ తూర్పు నియోజకవర్గాన్ని ఎంత గొప్పగా అభివృద్ధి చేశారో ఆ కాలనీలోని కేసిఆర్ సర్కారు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని కలిసి అర్థమయ్యే విధంగా వివరించి ఓట్లు అభ్యర్థిం చాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు, బిజెపి పార్టీ మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టే విషయాన్ని ప్రజల్లో ఎండగడుతూ కేసిఆర్ మ్యానిఫెస్టో బలంగా ప్రజల్లోకి తీసుకుని పోవాలని సూచిం చారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన బిఆర్ఎస్ సర్కారు ప్రజలకు గొప్ప పాలన అందిస్తుందని, మన ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు పోయి వారికి అర్థమయ్యే విధంగా వివరించా లన్నారు. ప్రతి డివిజన్‌లోని కార్యకర్తలు, నాయకులు సమన్వ యంతో పని చేసి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా ముందుకు కదిలి బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు



# ఎన్నికల వ్యయ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

**- హన్మకొండ ఎన్నికల వ్యవయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గవాండే, ఐఆర్ఎస్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

హన్మకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నిబంధనల మేరకు నమోదు చేయాలని ఎన్నికల పరిశీలకులు అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు, రాహుల్ పంజాబ్రావ్, గవండే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో కలిసి హనుమకొండలో గల రెండు నియోజకవర్గాల ఎన్నికల వ్యయ వివరాల నమోదుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వాహణకు చేపట్టిన చర్యలు అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్‌సర్వేలెన్స్ బృందాలు వీడియో సర్వే లెన్స్ బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో నగదు బంగారం వస్తువుల పంపిణీ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదుల సమాచారం తీసుకుంటూ పకడ్బందీగా విధులు నిర్వ హించాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీసీవో నాగేశ్వర్‌రావు, డీసీపీ అబ్దుల్ బారీ, ఐటి అధికారులు, ఏసీటీ, ఎస్ఎస్‌టి ఎంజిసిసి, ఎంసి, ఎంసి టీమ్‌ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

*నడికూడ, ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పరకాల నియోజక వర్గంలో చల్లా ధర్మారెడ్డి సహకారంతో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేయడం జరుగుతుంది. నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో గ్రామ ఇంచార్జ్ గోల్కొండ సదా నందం గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి లక్ష మెజారిటీతో గెలవాలని, ఉన్నత పద వులు పొందాలని పూజలు చేశారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలి నిర్వ హించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత కమిటి కన్వీనర్లు, ఇంచార్జ్‌లు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారిగా చేరిన యువత

**గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా**

*ఖిలా వరంగల్ నవంబర్ 4 ప్రభాతవార్త:*



పరకాల నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి యువత ముందుకు కదులుతూ, పరకాల అభివృద్ధి చల్లా తోనే సాధ్యం అంటు యువకులు ముందుకు వచ్చి చల్లా సమక్షంలో భారిగా చేరారు. అనంతరం చల్లా దర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం నాసొంత కుటుంబంలా చేసుకుంటానని తనను నమ్మిన వారిని వమ్ము చేయకుండా కంటికి రెప్పలాగ కాపాడుకుంటానని అన్నారు. కేసిఅర్ పాలనలో చల్లా చేసిన అభివృద్ధి చూసి వచ్చిన గ్రేటర్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి యువకులకు చల్లా చేతుల మీదిగా బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీల మోసపూరిత, మత రాజకీయాలు నచ్చకనే పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపారు. పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గద్దె బాబు, సొసైటీ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, బారాస నాయకులు కత్తెరపల్లి దామోదర్, బెంబిరి బాబురావు, పసునూరి భాస్కర్, సోల్తి నరేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# 26,27వార్డులలో ఇంటింటికి పల్లా నీలిమరెడ్డి ప్రచారం

**జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ రెడ్డి శనివారం జనగామ పట్టణంలోని 26, 27వార్డులలో పెద్దఎత్తున ఇంటింటికి తిరిగి ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా నీలిమరెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని, వారు చూపిన ఆప్యాయత మరువలేనిదని, బీఆర్ఎస్ పార్టీపై వారికి ఉన్న అభిమానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వసంక్షేమ పథకాలు అందుతున్నాయని, తప్పకుండా కారు గుర్తుకు ఓటువేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని, కేసీఆర్‌ను సీఎం చేస్తామని ప్రజలు చెబుతుండడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కారుగుర్తుకు ఓటువేసి పల్లాను గెలిపించాలని ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వైస్‌చైర్మన్ మేకల



రాంప్రసాద్, బండపద్మ వార్డు కౌన్సిలర్లు ప్రేమలతారెడ్డి, పేర్ని స్వరూప, సుధా సుగుణాకర్‌రాజు, కర్రె శ్రీనివాస్, మారబోయిన పాండు, దయాకర్,పాక రమ, జూకంటి లక్ష్మీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, కార్యదర్శి జైనరమేష్, వార్డు అధ్యక్షులు రాజు, కావ్య, నాయకులు బండ యాదగిరిరెడ్డి, బిజ్జాల నవీన్, మేకల కళింగరాజు, మీడియా ప్రతినిధులు వెన్నం సత్యం శ్రీలత, చొల్లేటి వనజారెడ్డి, వివిధ వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెండవరోజు జిల్లాలో మూడు నామినేషన్లు దాఖలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**




జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 నామినేషన్ల స్వీకరణలో భాగంగా శనివారం నిర్వహించిన నామినేషన్ల దాఖలులో భాగంగా రెండవ రోజు నియోజకవర్గానికి ఒకటిచొప్పున ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. జనగామ నియోజకవర్గంలో జనగామ మండలంలోని ఎల్లంల గ్రామానికి చెందిన చేగూరి అంజయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణకు అందచేశారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా బాదాం సృజనారెడ్డి నామినేషన్ దాఖలు చేస్తూ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందచేశారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఆర్‌పీఐ(ఎ) రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా మారపాక రమేష్ నామినేషన్ దాఖలు చేస్తూ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందచేశారు.

## ప్రచారంలో ముందుకెళ్లుతున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి

**దేవరుప్పుల, నవంబరు 4 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి, బంజారా, చిన్నమడూరు గ్రామాల్లో మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇప్ప పృథ్వీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి ప్రచారంలో పార్టీ చేసిన అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల గురించి గడప గడపకు వివరించారు. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రాగానే చేసే పనులపై ప్రజలకు వివరిస్తూ తనను ఆదరించి పాలకుర్తి నియోజకవర్గంలో మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.

**-ఆకట్టుకున్న గిరిజన సాంప్రదాయ దుస్తులు..:**



గడపగడప కార్యక్రమంలో భాగంగా బంజరాగ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి స్థానిక గిరిజన లంబాడా వేషధారణలో అక్కడి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు. అనంతరం వివిధ పార్టీల నుంచి ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, నల్ల శ్రీరాములు, భాస్కరచారి, ఇప్ప పృథ్వీరెడ్డి, గణేష్, నాగరాజు, నిఖిల్, ఉమేష్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా సుదర్శన హోమం

**జఫర్‌గడ్, నవంబరు 4 ప్రభాతవార్త :**



జఫర్‌గడ్ మండలకేంద్రంలోని వేల్పుకుండా లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి సుదర్శన హోమాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శనివారం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వేల్పుగొండ గుట్ట సన్నిధిలో శనివారం ఉదయం సుప్రభాత సేవాకాలం ప్రబోధకి పారాయణాలు, మూర్తికుంభ స్థాపన అగ్నిప్రతిష్ట ధ్వజ ఆదివాసములు అనంత బీద పండిత మంత్రోత్సవాల మధ్య కన్నులపండువగా అంగరంగ వైభవంగా సుదర్శన యాగాన్ని నిర్వహించారు. ఈ యాగానికి మండలంలోనే కాకుండా వివిధ జిల్లాలకు చెందిన భక్తులు పాల్గొని యాగంలో పాలుపంచుకున్నారు. అనంతరం మండలకేంద్రంలోని పురవీధులగుండా హనుమత్ వాహనంపై లక్ష్మీనరసింహస్వామిని ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, వెంకన్నాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

### - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కట్కూరు, వీఎస్ఆర్ నగర్, గంగపూర్, నాగిరెడ్డిపల్లి, గోపాల్‌నగర్, తమ్మడపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ బిడ్డగా తనకు జనగామ ప్రాంతంపై ఉన్న ప్రేమ స్థానికేతరుడైన బీఆర్ఎస్ అభ్యర్తి పల్లారాజేశ్వర్‌రెడ్డికి ఉంటుందా అని, ఈవిషయం జనగామ ప్రజలు ఆలోచించి నిర్ణయ తీసుకోవాలని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు, రైతులు యువత జీవితాలతో ముడిపడిన ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తుందన్నారు. గ్రామ గ్రామాన ఇచ్చిన హామీలను నెరవేర్చి జనగామ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రచారంలో కంచరాములు, నల్లగోని పుష్ప బాలకిషన్, జంగిటి విద్యనాథ్, వంచ వెంకట్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహత్మాచారి, అల్వాల రాధ ఎల్లయ్య, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, మినలాపురం సిద్దులు, మోహన్‌రెడ్డి, రాములు, బుర్ర బాలమణి, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఖైదీలకు చట్టాలపై అవగాహన సదస్సు

**జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని సబ్‌జైలును జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి, జనగామ సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న ఖైదీలకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఖైదీల భాగోగులు, జైలులో వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అండర్ ట్రైల్ రివ్యూవ్యూ కమిటీ స్పెషల్ కంపైన్-2023 సందర్భంగా జైల్లో ఉన్న చాలామంది ఖైదీలను విడుదల చేయడం జరిగిందని, ఈసందర్భంగా జడ్జి విక్రమ్ మాట్లాడుతూ ఖైదీల హక్కులు, వారి బాధ్యతల గురించి తెలియచేశారు. ప్రతీ ఖైదీ వారి కేసులో ఎప్పటికప్పుడు జరుగుతున్న



విచారణ గురించి తన తరుపున వాదించే అడ్వకేట్ ఏవరో అదేవిధంగా వారికి బెయ్ వేశారో లేదా, చార్జిషీట్ ఫైల్ అయ్యిందా లేదా అడ్వకేట్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా వారి తరుపున వాదించే అడ్వకేట్ పేరు, ఫోన్ నంబర్ ఖచ్చితంగా మీ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. కోర్టులో ఏమైన జడ్జితో చెప్పదలుచుకుంటే కోర్టుకు వచ్చేముందు ఒక పేపరులో వ్రాసుకొచ్చి కోర్టులో సమర్పించాలని స్పష్టత ఇచ్చారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లాన్యాయ సేవా అధికార సంస్థ వారి ఫిర్యాదు బాక్సులో వేయాలని ఖైదీలకు సూచించారు. అదేవిధంగా జైల్‌లో ఉన్న ఖైదీలకు ప్రతీ కోర్టు విచారణకు హాజరు పరచాలని జైల్ సూపరింటెండెంట్‌కు తెలియచేశారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాదులు ఇట్టబోయిన జ్యోత్స్న, రాగళ్ల శ్రీహరి, సబ్‌జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య అత్యాధునిక వైద్యకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




***రఘునాథపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :***
ఆరోగ్య మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలకేంనరదంలోని ఖిలాషాపూర్ క్రాస్‌రోడ్డులో ఆర్ఎంహెచ్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాటికొండ క్రాంతి రాజ్ సిందూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ క్లినిక్‌ను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథపల్లి మండల ప్రజలకు, పిల్లలకు అత్యాధునిక వైద్యసేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఆస్పత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో పిల్లలకు, పెద్దలకు అన్నిరకాల వైద్యసేవలు, అన్నిరకాల ల్యాబ్ పరీక్షలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫాతిమా మేరి, డాక్టర్ విరాజ్ శ్రీలత, జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళ ఇన్‌చార్జి మడ్లపల్లి సునీత, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, రైతుబంధు సమితి సభ్యురాలు దొనికెల రమాదేవి, మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, తిప్పారపు బాబురావు, రమ్య, నాయకులు పాల్గొన్నారు.

# కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

***బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :***



మండలంలోని కొన్నె గ్రామం నుంచి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి అధికసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నియోజకవర్గ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో బీజేపీ కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు ఉమ్మెతల మల్లారెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి ఉమ్మెతల బాల్‌రెడ్డి, మినుకూరి బాల్‌రెడ్డి, లాంగాల కర్ణాకర్‌రెడ్డి, పాసుల రాములు, పసుల కిష్టయ్య, పొన్నం శ్రీను, యాట పోషయ్య, చెక్క కనకయ్య, క్రిష్ణమూర్తి, ఉప్పరి యాదగిరి, సత్తయ్య, బాబు, రాజు, భిక్షపతి, రఘుపతి, సత్తయ్య, సల్లరవి, ముచ్చంతల రామకృష్ణరెడ్డి, నరేష్‌రెడ్డి, కిష్టయ్య, వెంకయ్య, రాములు, కార్తీక్, కనకయ్య, రవీందరన, తిరుపతి, భిక్షపతి, కనకయ్య, దాసారం గణేష్, కె.రాజు తదితరులు చేరారు. కార్యక్రమంలో పిట్టల ఇస్తారి, వంచ వెంకట్‌రెడ్డి, వేను వందన, జిల్లెల్ల సిద్దారెడ్డి, బచ్చన్నపేట, ఎంపీటీసీలు పుష్ప బాలకిషన్, అల్వాల రాధ ఎల్లయ్య, మసూద్, పిన్నింటి నారాయణరెడ్డి, కోడూరి మహత్మాచారి, జంగిటి విద్యానాథ్, చెరుకూరి శ్రీనివాస్, గని గౌడ్, ఎల్లంరెడినడ, సిద్దురాములు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టును పరిశీలించిన ఏసీపీ

***తరిగొప్పుల, నవంబరు 4 ప్రభాతవార్త :***
మండలపరిధిలోని ఏన్యానాయక్ తండా వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును ఏసీపీ దేవేందర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లలో భాగంగా చెక్‌పోస్టు సందర్శించారు. సీసీ కెమెరాల పనితీరు, సిబ్బందితో అన్ని వివరాలు అడిగి తెలుసుకుని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టంగా వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట సీఐ సాయిరమణ, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, స్పెషల్ ఆఫీసర్స్ మిస్బా ఆలం ఉన్నారు.



# చెక్‌పోస్టుల్లో పక్కాగా తనిఖీలు చేపట్టాలి : ఏసీపీ దేవేందర్‌రెడ్డి

***బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :***



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొన్నె చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో వాహనాల తనిఖీలు పక్కాగా చేపట్టాలని జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును అదేవిధంగా మండలంలోని ఫంక్షన్‌హాల్‌లను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ రాజకీయ పార్టీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. నగదు, బంగారం ఇతరత్రా కానుకల పంపిణీ చేసే అవకాశం ఉన్నందున ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా భారీ ఎత్తున నగదు, బంగారం వంటివి తరలిస్తే వెంటనే సీజ్‌చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారికళ్యాణం

***చిల్పూర్, నవంబరు 4 ప్రభాతవార్త :***



చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు హన్మకొండ వాస్తవ్యులైన బొడ్డిరెడ్డిప్రశాంత్‌రెడ్డి–మౌనిక, ప్రకాష్‌రెడ్డి–రమాదేవి లతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# చెక్‌పోస్ట్, పోలింగ్‌కేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్

***బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :***



మండలంలోని గోపాల్‌నగర్ వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును, పోచన్నపేటలోని ఎంపీపీఎస్‌లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చెక్‌పోస్టులు పకడ్బందీగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను తనిఖీచేసి అన్ని ఏర్పాట్లు సమకూర్చాలన్నారు. అనంతరం పోచన్నపేట ఎంపీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి పిల్లలకు అందచేస్తున్న విద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు వివరాల పట్టికను పరిశీలించారు. ముందస్తు అనుమతులు లేకుండా సెలవుల్లో వెళ్లకూడదని, పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఎన్నికల నోడల్ ఆఫీసర్ డీఎంవో నరేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం అమృత, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

# యశస్విని ఝాన్సీరెడ్డి వాహనాలు తనిఖీ


***జనగామ, నవంబరు 4 ప్రభాతవార్త :***



కొడకండ్ల మండలంలోని గిర్నితండా గ్రామం రానూనాయక్ చౌరస్తా వద్ద ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ వద్ద శనివారం పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి యశస్విని ఝాన్సీరెడ్డి వాహనాలను పోలీసులు, ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

***తరిగొప్పుల, నవంబరు 4 ప్రభాతవార్త :***



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం మండలపార్టీ అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బొత్తలపర్రె, అబ్దుల్ నాగారం, సోలిపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అందిస్తున్న దళితబంధు, రైతుబంధు, కళ్యాణలక్ష్మీ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహనకల్పిస్తూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేపట్టారు. రాబోయే ఎన్నికలలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ చిలువేరు లింగం, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, భూక్య రవి, మల్యాల సుధీర్, దామెర ప్రభుదాస్, వంగ రామరాజు, జైపాల్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పలు వార్డులలో బీజేపీ నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మదుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి, జెన్‌కో కుటుంబాల నిరుద్యోగ యువత కోసం మైనింగ్, ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వైద్య సదుపాయం కల్పించుటకు తమ పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద వారికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, భూపాలపల్లి నియోజక వర్గం అభివృద్ది చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, ఉనుకొండ రామక్రిష్ణ, మందల రఘునాధరెడ్డి, దొంగల కుమార్, ఇప్పంతల విష్ణు, తుమ్మేటి రాంరెడ్డి, జోడు కృష్ణ, కోరే సుధాకర్, గోగుల శ్రీనివాస్, రవినాయక్, శ్రీనివాస్, నారాయణ, మామిడి పవన్, ఊరేటి మునేందర్‌రెడ్డి, గీస సంపత్, జోగుల కుమార్, ప్రదీప్‌రెడ్డి, నాగరాజు, అమీద్, చీర్ల అశోక్‌రెడ్డి, నాంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)



భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎగా గండ్ర వెంకటరమణారెడ్డిని మరో మారు గెలిపించాలని కోరుతూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో శనివారం తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి కార్మికులు నివసిస్తున్న క్రిష్ణకాలనీ, ఫ్లాట్స్ ఏరియా, మిలినియం క్వార్టర్స్, 1000 క్వార్టర్స్, రామప్ప కాలనీలలో భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ మానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, గడిపె చక్రపాణి, కొచ్చేర్ల రవికుమార్, దేవరకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డు ఎల్‌బినగర్, రెడ్డి కాలనీలలో శనివారం కాంగ్రేస్ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, కాంగ్రేస్ కౌన్సిలర్‌లు దార్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కుర్మిళ్ల రజితశ్రీనివాస్, చల్లా రేణుక ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ఆరు గ్యారంటీల మానిఫెస్టోను పంపిణీ చేశారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చటం జరుగుతుందని, నిత్యం నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండే గండ్ర సత్యనారాయణరావు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా జంగేడు 14వ వార్డులో కాంగ్రేస్ అభ్యర్థి విజయం కోరుతూ వార్డు అధ్యక్షులు కంచర్ల సదానందం, కూనమల్ల రాజేష్, సుంకు రాజయ్య, కొండముచ్చుల నాగరాజు, తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో బిఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. భూపాలపల్లి నియోజక వర్గంకు చెందిన రేగొండ మండల ఎంపిపి దంపతులు పున్నం లక్ష్మిరవి, భూపాలపల్లి పట్టణ మాజీ పట్టణ అధ్యక్షులు క్యాతరాజు సాంబమూర్తిలు శనివారం రాజీనామా చేసి కాంగ్రేస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు లేనందున రాజీనామా చేసి కాంగ్రేస్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

# సింగరేణి సీఎంఓను సత్కరించిన టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)



సింగరేణి సీఎంఓ సుజాత శనివారం భూపాలపల్లి ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించి పరిశీలన చేశారు. పలు వార్డులను తనిఖీ చేశారు. సీఎంఓ అయిన మొదటిసారి భూపాలపల్లి ఏరియాకు వచ్చిన సీఎంఓ సుజాతను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి కొండి కుమార్, రమణ, వామన్‌రావు, ఓరుగంటి రమేష్, బత్తుల వెంకటేశ్వర్లు, కొచ్చేర్ల రవికుమార్, శ్రీను, రత్నం అవినాష్‌రెడ్డి, దేవరకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జీ, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులతో కలిసి భోజనం చేయగా నియోజక వర్గంకు చెందిన వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కళ్లపు శోభ రఘుపతిరావు, ఎంపిపి మందల లావణ్యసాగర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణిసిద్దూ, నాయకులు మున్నా, నీలాంభ్రం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన ముత్యాల రవీందర్‌గౌడ్ గీత కార్మికుడు శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి పడి తీవ్రంగా గాయపడ్డారు. రోజు వారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో తాటిచెట్టు నుండి పడి గాయపడ్డాడు. వెంటనే సహచరులు భూపాలపల్లి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. గాయపడిన రవీందర్‌గౌడ్‌ను ఆదుకోవాలని పలువురు గౌడ కులస్తులు కోరుతున్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదు

భూపాలపల్లి, నవంబర్04, (ప్రభాతవార్త)



నెంబర్ ప్లేట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపిస్తే చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి హెచ్చరించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలో టూ వీలర్స్‌కు నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 15 వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తర్వాత ఫైన్ కట్టించిన తర్వాత నెంబర్ ప్లేట్ పెట్టించి తర్వాత వాహనాలను అప్పగించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే నేరమని సీఐ వివరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషాదయాక్‌రావు

దేవరుప్పుల, నవంబరు 4 (ప్రభాతవార్త) :
దేవరుప్పుల మండలకేంద్రంలోని కొత్తవాడకు చెందిన బీఆర్ఎస్‌నాయకుడు రాపాల లక్ష్మీ-మల్లయ్య దంపతుల పుత్రిక స్పందన-రాహుల్ వివాహ మహోత్సవం మండలకేంద్రంలోని అక్షర గార్డెన్స్‌లో నిర్వహించగా వివాహ మహోత్సవానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, కోఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి, మనోహర్‌రావు, చింతరవి, ఏల సోమసుందర్, అనంతోజు కృష్ణమూర్తి, కూతాటి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## మినిబ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, నవంబర్4 (ప్రభాతవార్త):*



బ్యాంకు రద్ది దృష్ట్యా చిన్నమొత్తలలో వనుల కోసం మినిబ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ గార్ల బ్రాంచ్ బ్యాంకుమేనేజర్ దిలీప్‌కుమార్ సూచించారు. కష్టమర్ల సౌకర్య కోసం మండల కేంద్రంలోని జైనమందిరం ప్రక్కన పుల్లఖండం శిరీష ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మినిబ్యాంకును ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చిన్నమొత్తాలలో సుమారు 20వేల లోపు విత్‌డ్రా, బ్యాంకులోజమ, అకౌంట్ ప్రారంభం, కెవైసి ఒపినింగ్ తదితర వంటి వాటిని మినిబ్యాంకు ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మనోజ్, సంపత్, మినిబ్యాంకు సభ్యులు నాగేశ్వరరావు, తదితరులున్నారు.

## రైతులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదు



*గార్ల, నవంబర్4 (ప్రభాతవార్త):*

బ్యాంకులో ఎటువంటి ఖాతా, అప్పులేకున్నా నోడ్యూస్ సర్టిఫికేట్‌పై సంతకం చేయకుండా రైతులను ఇబ్బందుకలు గురిచేయడం డిసిసిబి బ్యాంకు సిబ్బందికి సరికాదని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యహరినాయక్ అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయరాదని శనివారం బ్యాంకు ఎదుట నిరసన వ్యక్త చేస్తు దర్నా చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు బ్యాంకులో ఎటువంటి క్రాప్‌లోను గాని ఎటువంటి అప్పు లేకున్నా రైతు సంబంధిత నోటీసులపై సంతకం చేయడానికి చార్జ్ వసూలు చేస్తున్నారని ఆరోపిస్తు సిబ్బంది తీరుమార్చుకోవాలని సూచించారు. ఇతర బ్యాంకులలో ఎటువంటి చార్జ్ లేకుండా నోడ్యూస్ నోటీస్‌కు అనుమతిస్తున్నారని తెలిపారు. నోడ్యూస్‌కు అనుమతిస్తు క్రాప్ లోన్‌తీసుకోవడానికి అవకాశం కల్పించాలని లేకుంటే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం బ్యాంకు అధికారులకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్షులు మాళోత్ శాంతికుమార్, నాయకులు లకావత్ శ్రీనునాయక్, భూక్య ఫూల్‌సింగ్, రైతులు భూక్య విజయ, ధరావత్ లక్ష్మీ, భూక్య హరిసింగ్, తదితరులున్నారు.

## సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ రుసుము వసూలు

*మహబూబాబాద్, నవంబర్04, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ రూల్ 2016ప్రకారం నవంబర్ నుండి వినియోగదారుల వద్ద రుసుము వసూలు చేయనున్నట్లు మహబూబాబాద్ మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. హోటల్స్ నడిపేవారు రూ.1000, దాబా, స్వీట్‌హౌజ్, టి,కాఫి సెంటర్‌లు రూ.500, సినిమాహాల్స్ రూ.1500, ఫంక్షన్‌హాల్స్ రూ.3000, బల్క్ వెస్ట్ జనరేటర్స్ రూ.3000, వైన్స్, బార్‌అండ్ రెస్టారెంట్ వారు రూ.1000 చెల్లించాలన్నారు. వినియోగదారులందరు ఇట్టి రుసుమును చెల్లించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని లేనియెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రైతుబంధు ప్రభుత్వం ముద్దు.. రాబంధు ప్రభుత్వం వద్దు



*కురవి, నవంబర్04, ప్రభాతవార్త*

రైతుబంధు ఇస్తూ రైతులను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటూ రాబందులా వ్యవహరించే కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, కురవి సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎలకబెట్టుతండాలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసిఆర్ రైతులకు రైతుబంధు, రైతుభీమా, 24గంటల ఉచిత కరెంట్ తదితర అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ అమిరిబాయి, గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్, వార్డు సభ్యులు భాస్కర్, సర్వాన్, వీరన్న, భూక్య మల్సూర్, బాలునాయక్, బిక్షంనాయక్, వెంకన్న, శ్రీను, ప్రవీణ్, కుమార్, మోహన్, శంకర్, రెడ్డి, రంగ్య, రవీందర్, అనిల్, వీరన్న, సుమన్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలకేంద్రంలో మూడవరోజు జిల్లా, మండల నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామికి గ్రామోత్సవ సేవా

*గార్ల, నవంబర్4 (ప్రభాతవార్త):*

స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వేటమార్గాన వచ్చి కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా మర్రిగూడెం గ్రామం సమీపాన శ్రీనిలయంగా వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలలో భాగంగా కళ్యాణం అనంతరం గార్లకు చేరుకున్న శ్రీదేవి భూదేవి శ్రీవేటవెంకటేశ్వర స్వామికి శనివారం సాయంత్రం మండల కేంద్రంలో వైభవంగా గ్రామోత్సవ(గరుధ) సేవ నిర్వహించారు. మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీపురంలో శ్రీనిలయంగా పిలవబడుతున్న దేవాలయంలో బ్రహ్మోత్సవాలను ముగించుకొని గార్లకు చేరుకున్నాక గార్లలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించడం ఆనవాయితీ, అర్చకులు రామాయణ రామాచార్యులు, యాదగిరిస్వామి,,లు ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు జరిపించి నూతన పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం



పూలమాలలతో అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామివారిని. అమ్మవారలను అలంకరించారు. ఈసందర్బంగా మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పాల్గొని పాలకాయలు కొట్టి హారతులు అందించి అర్చకులు, కోట వంశస్తులు, భక్తులతో కలిసి గరుధసేవను ప్రారంభించారు. సన్నాయి, మేళతాళాలతో గోవిందా.. గోవిందా.. భక్తుల నామస్మరణాలతో ఆలయం నుండి ప్రారంభమైన గరుధ సేవ మండల కేంద్రంలోని పురవీధుల గుండా ప్రదర్శిస్తు మహిళా కోళాట బృందం స్వామివారి పాటలకు కోలాటాలతో వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు, భక్తులు స్వామి, అమ్మ వారలకు హారతులు అందించి దర్శించుకోగా తిరిగి ఆలయాన్ని చేరుకున్నారు. ఈకార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచార మండలి కమిటి సభ్యులు మాళోత్ రాములులునాయక్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, కనకలక్ష్మీ, మాణిక్యమ్మ, వేమిశెట్టి శ్రీనివాస్, కోటవంశస్తులు కోటపాపారావు, మహిళా భక్తులు, కోలాట బృందం, బేతి సరోజిని కంఠం లక్ష్మీ, రమా, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## వర్సటైల్ హైస్కూల్‌లో విద్యార్థుల క్షేత్ర సందర్శన



*మహబూబాబాద్ రూరల్, నవంబర్04, ప్రభాతవార్త*

మహబూబాబాద్ పట్టణంలోని వర్సటైల్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా కేసముద్రం మండలంలోని దనసరి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ పట్టుపురుగుల పెంపకం చేస్తున్న రైతు రాజును పట్టుపురుగుల పెంపకంలో మెలకువలు, పట్టు ఉత్పత్తి విధానం, లాభనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మలబారి ఆకు సాగు విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్శనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖలీద్‌పాషా, ఉపాధ్యాయులు సుమన్, హఫీజ్, ప్రవీణ్, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



*మహబూబాబాద్, నవంబర్04, ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, గోగుల రాజు, డోలి లింగుబాబు, భర్తయ్య, కర్పూరపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన

*మహబూబాబాద్, నవంబర్04, ప్రభాతవార్త*



గత రెండు రోజులుగా జిల్లా సంక్షేమ అధికారిని వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాలోని దివ్యాంగులు, 80సంవత్సరాలకు పైబడిన వయో వృద్దులు 12డి ఫారం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగంపై అవగాహన నిర్వహించారు. అదేవిధంగా శనివారం కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నోడల్ అధికారి, తహశీల్దారు మహబూబ్‌అలీ, ఎమ్మార్వో సైదులు, సిడిపివో శిరీష, బానోత్ శివ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తండాల బాధలను లేకుండా చేసింది సిఎం కేసిఆర్

### మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్04, ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తండాబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో విస్తృతంగా పర్యటించారు. అదేవిధంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను స్వయంగా కలిశారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తండాలను సైతం గ్రామాలకు దీటుగా అభివృద్ధి పరిచిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక రైతుసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రేతుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. సిఎం ప్రవేశపెట్టిన



సంక్షేమ పథకాలే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఘనవిజయం సాదించిపెడుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు శ్రీరామ్ సుదీర్, గాంధీనాయక్, రవీందర్‌నాయక్, ఈరెంటి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా తండాల సర్పంచ్‌లు, గిరిజనులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ 6గ్యారింటీలే అధికారంలోకి తెస్తాయి : ఎమ్మెల్యే అభ్యర్థి మురళినాయక్

### కాంగ్రేస్ పార్టీలో బారీ చేరికలు

నెల్లికుదురు,నవంబర్ 4, ప్రభాతవార్త

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ కాంగ్రేస్ పార్టీపై ప్రజల్లో ఆదరణ పెరిగిందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నియోజవర్గంతోపాటు, తెలంగాణ ప్రజల మద్దతుతో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మానుకోట కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు.శనివారం కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని శనివారం మండలంలోని మేచరాజుపెల్లి పెద్దతండ, మేచరాజుపెల్లి, ఎర్రబెల్లిగూడెం, సొల్లతండ, బడితండ, రామంజపురం, కాచికల్, తిమ్మతండ, రామన్నగూడెం గ్రామాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రేస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల ప్రజల



అభ్యున్నతికై కృషి చేస్తుందన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు.తాను ప్రజల మనిషినని,ప్రజా సమస్యలు తెలుసునని తనను గెలిపిస్తే ప్రజల సమస్య తన సమస్యగా భావించి తీరుస్తామన్నారు.కాచికల్ నుండి ఎర్రబెల్లిగూడెం వరకు కనీసం రోడ్డును వేయలేని స్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు.తాను ప్రచారం బాగంగా గ్రామాల్లో తిరుగుతుంటే కాంగ్రేస్ పార్టీకి ప్రజల మద్దతతో అపూర్ణ ఆదరణ లబిస్తుందన్నారు.అయా గ్రామాల్లోని ప్రజలు, వివిద పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంధంగా తరలివచ్చి కాంగ్రేస్ పార్టీలో చేరుతామంటు కాంగ్రేస్ తీర్థం పుచ్చుకోవడం పట్ల సంతృప్తినిస్తుందన్నారు.మానుకోట బిడ్డగా మీ మురళినాయక్ చేతిగుర్తుపై ఓటువేసి ఆఖండ మోజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.కాగ రామన్నగూడంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు చీకిటి జగదీష్,ఎంపిటీసి పెరుమాండ్ల సుమలత మురళితోపాటు అనేక మంది బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రేస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,రంజిత్‌రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్‌లతోపాటు అయా గ్రామాల పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు ,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

తొర్రూరు,నవంబర్ 04,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని,పాలకుర్తి ప్రజలు మార్పు కోరుతున్నారని,కా ంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కా ంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లోచేరారు.వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సురేష్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు సాయి ముఖేష్,పట్టణ అధ్యక్షులు బసనబోయిన మరళి యాదవ్,ఎస్సీ సెల్ కార్యదర్శి అల్లం జంపా,యూత్ నాయకులు తూర్పాటి సంజు సాయి,సర్వి రాజేందర్,సర్వి నాగరాజు,బొమ్మరబోయిన హరీష్‌లు ఉన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఊసరవెల్లి దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.పేదలకు భూములు ఇవ్వలన్నా,ఇండ్లు కట్టించలన్నా పొలాలకు నీళ్ళు రావాలన్నా,పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్నా రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.9 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే పేదల జీవితాలను ఆగం చేశారని,అన్ని వర్గాల ప్రజలను మోసగించారని తెలపారు.తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని,తొమ్మిది సంవత్సరాలలో చేయని అభివృద్ధి,ఐదు సంవత్సరాల్లో చేసి చూపిస్తామని ఆమె అన్నారు.కేసీఆర్ హయంలో దళిత బందు ఇయ్యలే,బీసీ బందు ఇయ్యలే,గిరిజన బందు ఇయ్యలే,డబుల్ బెడ్‌రూమ్ ఇయ్యలే,గృహలక్ష్మి ఇయ్యలే,అన్ని బంద్ చేసిన బిఆర్ఎస్ సర్కారును కూడా నవంబర్ 30 తేదిన బంద్ చేద్దామని ఆమె కోరారు.రాబోయే ఎన్నికల్లో 25 రోజులు యశస్విని రెడ్డి గెలుపు కోసం కష్టపడితే ఐదేళ్లు సేవకురాలుగా పనిచేస్తానని అన్నారు.ఎమ్మెల్యేగా వచ్చే వేతనాన్ని కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేస్తానని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో దయాకర్ రావుని తరిమి కొట్టేందుకు కా ంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ గెలుపుకై సైనికులు వలె పనిచేయాలనీ ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్,నాయకులు బిజ్జాల వరప్రసాద్,ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు రాజేష్ యాదవ్,యూత్ నాయకులు వినోద్ కుమార్,తూర్పాటి రాంబాబు,చర్లపెల్లి రవిశంకర్,అభినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ మహాసభను జయప్రధం చేయాలి

ఇనుగుర్తి,నవంబర్ 4,ప్రభాతవార్త

నేడు నాగోల్‌లో జరుగబొయ్యే విశ్వకర్మ సభను జయప్రధం చేయాలని అసంఘం మండల అధ్యక్షులు బొల్లోజు ప్రభాకర చారీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సమావేశం విజయవంతం చేసుకోవడానికి ప్రతి విశ్వకర్మ బాద్యత అందర్ని సమన్వయం చేసుకుని తరలిరావాలన్నారు .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పత్తిపాక సీతారాములు, ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి పరిపూర్ణచారీ, హరీష్, ఉమేష్, బ్రహ్మాచారీ,చంద్రయ్య,కృష్ణమూర్తి,రాజు,వెంకన్న ,సదయ్య,సూర్యనారాయణ,సురేష్,ఉప్పలయ్య, నాగభూషణం,బిక్షపతి,నవీన్,నాగరాజు,రాజు



తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమధానం

నెల్లికుదురు, నవంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి,ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను, ముళ్ళ కంచెలను తొలగించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బంటు కవిరాజు,కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి మర్సకట్ల అనీల్ కుమార్ మాట్లాడుతూ....పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు.ఈ కార్యక్రమంలో అద్యాపకులు రామ్మూర్తి, బాబు, యాకన్న,వెంకటేశ్వర్లు,సతీష్,శ్రీనివాస్,సుధాకర్,స్పందన,కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చరణ్,గణేష్, రమేష్, రాకేష్, హరీష్, రాజు, వీరన్న, రజాక్,హార్షవర్దన్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

పెద్దవంగర, నవంబర్04, ప్రభాతవార్త



మండలంలోని అవుతాపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆరు కులాల నుండి సుమారు 100కుటుంబాలు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో గౌడసంఘం మాజీ అధ్యక్షుడు కమ్మగాని ఐలయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి హోలీపాషా, కుమ్మరిసంఘం అధ్యక్షుడు పాలబిందెల సంపత్, గొల్లకురుమల నుండి రాసాల ఐలయ్య, రాసాల మల్లయ్య, బొమ్మరబోయిన ఐలయ్యతోపాటు 47గొల్లకుర్మ కుటుంబాలు, బొల్లోజు సోమచంద్రం తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు గద్దల స్వామి, మహిళ అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యక్షురాలు పద్మ, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ సోమాచారి, సలిదండి వీరేష్, కొండం సంపత్‌రెడ్డి, గ్రామ ఎస్సిసెల్ అధ్యక్షుడు గద్దల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుపగడుపకు కాంగ్రేస్ గ్యారెంటీలు

ఇనుగుర్తి,నవంబర్ 4,ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ గెలుపుకై గుడుపగడుపకు కాంగ్రేస్ గ్యారెంటీలను తీసుకెళ్తామని మండలంలోని చిన్ననాగారం గ్రామశాఖ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సతీష్ అన్నారు.శనివారం ఈ మేరకు పార్టీ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డీనేటర్ బైరు అశోక్,మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్‌లతోపాటు పలువురు పార్టీ నాయకులతో కలిసి గ్రామ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో మురళినాయక్ గెలుపుకై ప్రత్యేక పూజలు నిర్వహించి,ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్,కన్వీనర్ బైరు వేణు,జిల్లా నాయకులు బాబురావు,బత్తిని యాదగిరి,చెడుపాక యాకయ్య,దాసరి ప్రకాష్,బైరు వెంకటయ్య, నాయిని కోంరయ్య,గుండ్ల నర్సయ్య, ెంకన్న,సుధాకర్,యాకయ్య,రమేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం

కొత్తగూడ నవంబర్ 4 (ప్రభాతవార్త)
విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరులు చిరస్మరణీయులని వారి ఆశయ సాధనకై తుది వరకు పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బుర్క వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాలడుగు క్రిష్ణ స్తూపం వద్ద జెండా ఎగురవేసిన అనంతరం కార్యాలయంలో అమరవీరుల సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 9 వరకు భారత విప్లవోద్యమంలో అమరులైన అమర వీరుల వారోత్సవాలను గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భూమి భుక్తి దేశ విముక్తి కోసం దున్నేవానికే భూమి దక్కాలని సమసమాజ స్థాపన కోసం పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రాణాలర్పించిన అమరులు చిరస్మరణీయులని వారి త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, యుగేందర్, జీవన్,



దేవులపల్లి మంగయ్య, బుర్క బుచ్చిరాములు, మద్దెల వెంకటేష్, సురేందర్, సోమన్న పసునూరి రాజమల్లు, నరేష్, సమ్మక్క, సుభద్ర, రమ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు ప్రారంభం

కేసముద్రం, నవంబర్ 4, (ప్రభాతవార్త)
కేసముద్రం సబ్‌పోస్టాఫీస్‌లో ఈనెల 6 నుండి ఆధార్ సేవలు ప్రారంభిస్తున్నట్లు సబ్‌పోస్టు మాస్టర్



దారావత్ రాము తెలిపారు. ఈ ఆధార్ కేంద్రంలో ఐదేళ్ల లోపు పిల్లలకు ఉచితంగా నూతన ఆధార్ కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఐదేళ్ల పైబడి ఉన్నవారికి నూతన ఆధార్ కార్డుల జారీ, బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్ చేయడం జరుగుతుందని, ఇందుకు కొరకు నిర్ణీత రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, పుట్టినతేది, మొబైల్ నంబర్‌లను కూడా ఈ ఆధార్ కేంద్రం వద్ద సవరణ చేయించుకోవచ్చని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.

# గంగారంలో వాహనాల తనిఖీలు

గంగారం, నవంబర్ 4, (ప్రభాతవార్త)
గంగారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో శనివారం పోలీసులు వాహనాలా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కొత్తగూడ మండలంలో మావోయిస్టు



కరపత్రాలు ప్రత్యక్షమైన నేపథ్యంలో వాహనాల తనిఖీ విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ప్రశ్నించి విచారణ చేస నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున దీనికి సం బంధించి అవగాహన కలిగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కొత్తగూడలో మావోయిస్టు కరపత్రాల కలకలం

### స్వాధీన పరుచుకున్న పోలీసులు

కొత్తగూడ నవంబర్ 4 (ప్రభాతవార్త)
కొత్తగూడ మండల కేంద్రంలో శనివారం మావోయిస్టు జెఎండబ్ల్యుపి డివిజన్ కమిటీ పేరుతో కనిపించిన కరపత్రాలు ఈ ప్రాంతంలో కలకలం రేపాయి. ఎన్నికల వేళ భూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి అనే నినాదంతో ప్రత్యక్షమైన ఈ కరపత్రాలు రాజకీయ వర్గాల్లో గుబులు రేపాయి. దుకాణ సముదాయాల ముందు పడి ఉన్న మావోయిస్టు కరపత్రాల విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే వాటిని స్వాధీన పరచుకున్నారు. అయితే ఈ కరపత్రాలు కొత్తగూడలోనే కాకుండా మండ లంలోని సాదిరెడ్డిపల్లి, పొగుళ్లపల్లి గ్రామాలలో కూడా ప్రత్యక్షమైనట్లు తెలిసింది. బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి అనే నినాదంతో పాటు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు పార్టీ బీజేపికి మద్దతు నిచ్చే అవకాశవాద బీఆర్ఎస్ ను తన్నితరమండి..ప్రతిపక్ష పార్టీలన్నింటిని నిలదీయండి... అని పిలుపునిస్తూ జనగామ, మహబూబాబాద్, వరంగల్, పరకాల (జెఎండబ్ల్యుపి)డివిజన్ కమిటీ పేరుతో ఉన్న ఈ కరపత్రాలు కొత్తగూడ మండల కేంద్రంలో షాపుల ముందు రోడ్డు పై వేసి ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు వెంటనే శనివారం తెల్లవారు జామున వాటిని స్వాధీనపరుచుకున్నారు. ఈ కరపత్రాలు మావోయిస్టువా లేక మావోయిస్టు పేరుతో ఎవరైన ముద్రించి వేసారా, వీటిని ఎవరు వదిలి వెళ్లారు అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ పలు అంశాలను ఆ కరపత్రాల్లో ముద్రించారు. మళ్లీ అధికారం కోసం గట్టి ప్రయతాన్నలు చేస్తున్న కాంగ్రెస్ తుక్కుగూడ సభ ద్వారా వెల్లడించిన పథకాలేవీ ప్రజల జీవితాల్లో మార్పును తెచ్చేవి కావని ప్రజలంతా అసంతృప్తితో ఉన్నారని కూడా ఆ కరపత్రాల్లో ప్రస్తావించారు. ఇలా అధికారపక్ష పార్టీలతో పాటు ప్రతిపక్ష పార్టీలను కూడా టార్గెట్ చేస్తూ చేసిన పలు ఆరోపణలనే ఈ కరపత్రాల్లో పేర్కొన్నారు. మొత్తానికి ఉన్నపళంగా ఏజెన్సీలో ప్రత్యక్షమైన మావోయిస్టు కరపత్రాలు మండలంలో కలకలం రేపాయి.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాల అమలు



గంగారం, నవంబర్ 4, (ప్రభాతవార్త)
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ముందుగా ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పుల గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కోమట్లగూడెం, బావురుగొండ, కాటినాగారం, పెద్దఎల్లాపురం గ్రామాల నుండి పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు సీతక్క ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జాడి వెంకటేశ్వర్లు, రాదారపు కొమురయ్య, ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్ర, మెగిలి, సారయ్య, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## 8న గూడూరు మండలసభ

గూడూరు, నవంబర్ 4, (ప్రభాతవార్త)
ఈనెల 8న గూడూరు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ రోజారాణి తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు కార్యాలయ సమావేశ మందిరంలో మండల సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు, మండలంలోని ఎంపిటిసిలు, సర్పం చ్‌లు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరారు. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తమ ప్రగతి నివేదికలను వెంటనే కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## గ్రంథాలయం కొరకు వినతి



గంగారం, నవంబర్ 4, (ప్రభాతవార్త)
మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు జెడి ఫౌండేషన్ సహకరించాలని ఆ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఫౌండేషన్ అధినేత లక్ష్మీనారాయణను కోదండ రామాలయ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో పలువురు ఆ కమిటీ సభ్యులు కలిసి గ్రంథాలయ ఏర్పాటుకు వినతిపత్రం అందజేసారు. కోమట్లగూడెంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువతియువకులు, విద్యావంతులకు గ్రంథాలయ ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. వీరి వినతికి లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు సైప సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణను శాలువాతో సన్మానించి జెడి ఫౌండేషన్ వారికి కోదండరామాలయ కమిటి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. వారిని కలిసిన వారిలో రాజేష్, సతీష్, సంతోష్ ఉన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీపాల్‌రెడ్డి

గూడూరు, నవంబర్ 4, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ గూడూరు మండలశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గూడూరుకు చెందిన బీరం శ్రీపాల్‌రెడ్డి నియామకమయ్యారు. డిసిసి అధ్యక్షుడు భరత్‌చందం రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఇంతకాలం మండల కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీపాల్‌రెడ్డికి వర్కింగ్ ప్రెసిడెంట్ హోదా కల్పించారు. కాగా స్థానిక పార్టీ కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు శ్రీపాల్‌రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపిలో పలువురి చేరిక



గూడూరు, నవంబర్ 4, (ప్రభాతవార్త)
మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో బిఆర్ఎస్, టిడిపిలకు చెందిన పలువురు శనివారం బిజెపిలో చేరినట్లు ఆపార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాయిని ధర్మారెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన వార్డు మెంబర్ సునిత దంపతులతో పాటు పలువురు పార్టీలో చేరినట్లు తెలిపారు. అదేవిధంగా మర్రిమిట్టతో పాటు వెంగంపేట శివారులోని పాల్యాతండా, చక్రుతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి హుసేన్‌నాయక్ గెలుపుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. పార్టీ నాయకులు జాటతో మోదిన్, చేరాలు, శ్రీశైలం, రాజు, సీతారాం, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఓటుహక్కు వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలి

**మొదటి పేజీ తరువాయి :**

ఓటరు చైతన్య కార్యక్రమాన్ని వివిధ కళాశాలల విద్యార్థులతో కలసి నిర్వహించిన ర్యాలిని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బావి భారత పౌరుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకలని ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకొని 100శాతం ఓటువేసి సత్తాచాటాలన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత తోటివారిని అవగాహన పరుచాలన్నారు. ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం కనులముందు కనిపిస్తుందన్నారు. అర్హులైన వారందరూ ఓటుహక్కు పొందడమే కాకుండా ఓటును వినియోగించుకొని దేశ భవిష్య త్తును కాపాడా లన్నారు. అనంతరం కలెక్టర్ ర్యాలీలో పాల్గొని యువతకు ఉత్తేజాన్ని ఇచ్చారు. కాగా ఎలక్ట్రానిక్



ఓటింగ్ మిషన్లపై రూపొం దించిన ఫ్లెక్సీల ప్రచారాన్ని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్తో ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని ఫొటోతో ప్రచారం చేశారు. ఈ ఎన్నికల స్వీప్ ప్రచార కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరబాబు, ఎంపిడివో దన్సింగ్, మున్సి పల్ కమీషనర్ రాజు, నోడల్ అధికారి, తహ శీల్దారు సైదులు, సిబ్బంది, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో రూ.లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

## -మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

కోటి ఎకరాలకు సాగునీరందిస్తాననే మాయమాటలు చెప్పి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు కూడా నీరందిన



పాపాన పోలేదని కాళేశ్వరం పేరుతో ముఖ్యమంత్రి కేసిఆర్ రూపాయలు లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడని ఏఐసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తన జేబు నింపు కోవడానికే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాడని నిర్మాణం లోపబుయిష్టంతో ఇప్పుడు ప్రాజెక్టు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రాజెక్టును నిర్మించే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇంజనీరింగ్ అధికారులు సూచనలు లెక్కచేయకుండా నిర్మించారన్నారు. ఎకరాకు రూ.40వేలు ఖర్చు అవుతుండటంతో ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యం అని చెప్పినప్పటికి వినలేదన్నారు. స్వదేశీ, విదేశాల నుంచి అప్పులు తెచ్చి ప్రాజెక్టును నిర్మించి తన ఏటిఎంగా ఉపయోగించుకున్నాడే తప్పా ప్రజల సంక్షేమాన్ని ఎప్పుడు ఆలోచించలేదన్నారు. ప్రాజెక్టు, ఇతర నిర్మాణాలకు కలిపి మొత్తం రూపాయలు రెండు లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడన్నారు. గతంలో కురిసిన వర్షాలకు పంప్ హౌజ్ మోటర్లు నీళ్లలో మునిగి పోతే పరిశీలించడానికి వచ్చిన వారిని అడ్డుకోవడం జరిగింద న్నారు. నర్సంపేట రైతుల ప్రయో జనాలను దృష్టిలో పెట్టుకొని దేవాదుల నుంచి రంగాయ చెరువు ద్వారా నియోజకవర్గ రైతులకు సాగు నీరంది ంచాలనే లక్ష్యంతో రూపాయలు 330 కోట్లు తాను మంజూరి చేయిస్తే అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ రీడిజైన్ పేరుతో ప్రాజెక్టును నిలుపుదల చేశారన్నారు. పాఖాలకు పైప్లైన్ వేసి నేను నీళ్లు తెచ్చానని గొప్పలు తెచ్చుకుంటున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డికి కనీసం పాఖాల ఆయకట్టు కాల్వలు మరమ్మత్తు చేయ చేతకా లేదన్నారు. పాఖాల చివరి ఆయకట్టుకు నీరందలేని పరిస్థితి ఉందన్నారు. కనీసం కాల్వల మరమ్మత్తు చేపట్టలేని అసమర్థుడు ఎమ్మెల్యే పెద్ది అని ఆయన దుయ్యబట్టారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో, డివిజన్లో నిరుద్యోగ సమస్య తాండ విస్తుందన్నారు. ఎమ్మెల్యేగా గెలువక ముందు పెద్ది సుదర్శన్రెడ్డి నర్సంపేట నుండి వరంగల్కు ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తానని గొప్పలు చెప్పారన్నారు. కనీసం ఒక్క గుమస్తా ఉద్యోగం కూడా ఇప్పించలేని పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగ యువకులు కోచింగ్లకు పోయి ఎంతో ఆశతో చదువుకుంటే కనీసం సమర్థవంతంగా పరీక్షలు నిర్వహిం చలేని అసమర్థ పాలకులు ఉన్నార న్నారు. రాష్ట్రాన్ని ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో ముంచా రని ప్రజలపై మోయలేని భారం వేశార న్నారు. ఇకపోతే లిక్కర్ స్కామ్లో కేసిఆర్ కూతురు కవితను రక్షించుకునేందుకు మోడి వద్ద కేసిఆర్ మోకరిల్లాడని బిజెపి పార్టీతో లోపాయి కారి ఒప్పందం చేసుకున్నాడన్నారు. దేశంలో, రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని ఈ పార్టీలకు మూడో సారి అధికారం ఇస్తే ప్రజలను ముంచుతారన్నారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణను ఇచ్చారని ఇందిరమ్మ రాజ్యాం వస్తేనే పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నాయకులు జగన్మోహన్రెడ్డి, వేముల సాంబయ్య, దండెం రతన్కుమార్, చింతల సాంబరెడ్డి, గోపాల్నాయక్, హరిబాబు, నూనె పద్మ, పద్మాబాయి, ఆడెపు రమ, చిలువేరు రజిని భారతి, ఖాజాబి, అమల, లక్ష్మణ్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి: దాస్యం

**మొదటి పేజీ తరువాయి :**



ప్రచారం నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య పాదయాత్ర చేసి ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏండ్లుగా తెలంగాణకు రోడ్లు, నీళ్లు, కరెంటు తేని మోసగాళ్ల పార్టీలు కాంగ్రెస్, బిజెపిలు అన్నారు. తెచ్చుకున్న తెలంగాణ ఆంధ్రుల పెట్టకండన్నారు. తెచ్చుకున్న తెలంగాణ దొంగల చేతుల్లో పెట్టకుండన్నారు. అభివృద్ధిని చేసుకోవడానికి కేసిఆర్ చేతుల్లో పెట్టండన్నారు. ఓటు వేసి గెలిపించదని అభ్యర్థించారు. గతంలో మన తాతలు ఆంధ్రాలో కలవడం వల్ల హరిగోస పడ్డామన్నారు. 60 ఏండ్ల వెనుకబాటుకు గురయ్యామని ఇప్పుడు కాంగ్రెస్ బిజెపిలకు ఓటు వేసి అదే తప్పును మళ్ళీ మనం చేయవద్దని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ సిరాజోద్దీన్, వరంగల్ పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పల్లె రమేష్తో పాటు సుమారు 200 మందిలో కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి సారంగపాణి, పదో డివిజన్ అధ్యక్షులు అఖిల్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్లో అనాథ పిల్లలకు పుస్తకాల పంపిణి

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్



మామునూర్ నాలుగవ పటాలము డికాయ్ అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్లో భాగంగా నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం లక్ష్మీపురంలో గల న్యూలైఫ్ సొసైటీ బాలబాలికల అనాథాశ్రమం సందర్శించి పుస్తకాలు, పెన్నులు, నిత్యవసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్ పాల్గొని పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆశ్రమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు రాజారాం, మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి, మరోమారు అవకాశం ఇవ్వండి

## - ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

గత పాలకులు నర్సంపేట నియోజకవర్గంలో ఏనాడు చేయనంత అభివృద్ధి అనతి కాలంలోనే తాను పూర్తి చేశానని మరోమారు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. ముందుగా ప్రతి గ్రామంలోని దేవాలయాలతో పాటు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ది ప్రచార రథం గ్రామాలకు చేరుకునే ముందు గ్రామస్తులు, పార్టీ శ్రేణులు డప్పు చప్పుళ్ల బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ ముంచే వాళ్లు మాయమాటలతో ప్రజల్లోకి వస్తున్నారని వారిని నమ్మితే మరోమారు మోసపోవడం ఖాయమన్నారు. వారు రిజర్వాయర్ పేరుతో మూడు వేల ఎకరాలను ముంచే ప్రయత్నం చేస్తే ఒక ఎకరం ముంపు కాకుండా తాను గోదావరి నీళ్లు తెచ్చానని గుర్తు చేశారు. మీ అందరి ఆశీర్వాదంతో మరో మారు మీ బిడ్డగా అవకాశం కల్పిస్తే రుణం తీర్చుకునే అవకాశం ఉంటుందని దీంతో మరింత రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామి ఇచ్చారు. పోడు



భూములకు గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చిన ఘనత కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వానిదని మరోమారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇచ్చే బాధ్యత తనదే అన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణి కార్యక్రమం చేసింది తానేనని నష్టపరిహారం అందించింది సైతం మీ బిడ్డే కాబట్టి మరోమారు అవకాశం ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతిపక్షము ప్రభుత్వ పక్షము ప్రజలదే అనడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే నిదర్శనం అన్నారు. రాజకీయాలకు



అతీతంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నియోజకవర్గంలోని చాలా మందికి పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించానని మండలంలోని ప్రతి గ్రామంలో గతంలో లేని విధంగా అంతర్గత రోడ్లతో పాటు గ్రామాలను అనుసంధానం చేసే విధంగా బీటీ రోడ్లు పోయించింది మీ కళ్ల ముందు కనిపిస్తుందిన ఈ అభివృద్ధి పనులను చూసి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

### వివిధ గ్రామాల నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు....

మండలంలోని లెంకాలపల్లి, నందిగామ, మూడుచెక్కలపల్లి, కొండాపూర్ గ్రామాల నుండి భారీగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పెద్ది కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట స్థానిక జడ్పీటిసి, జడ్పీఫ్లోర్లీడర్, ఎమ్మెల్యే పెద్ది సతీమణి స్వప్న, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, కన్వీనర్ ఉడ్గుల ప్రవీణ్గౌడ్, మండల పార్టీ ఇంచార్జి పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్రావు, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్రావు, టిఆర్ఎస్ ఎన్ఆర్ఐ శాన బోయిన రాజ్కుమార్, గందె శ్రీనివాస్ గుప్తా, వివిధ గ్రామాల సర్పం చ్లు, ఎంపి టిసిలు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.